పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 162 | శుక్రవారం 27-3-2026 | పేజీలు 12 | వెల 5/-



# బతుకులు బుగ్గి!

## మార్కాపురం సమీపంలో ఘోర ప్రమాదం

### టిప్పర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు

### 14 మంది సజీవ దహనం, 28 మందికి గాయాలు







**మార్కాపురం, మార్చి 26 :మీడియా టుడే**
అది... హరికృష్ణ ట్రావెల్స్ బస్సు! కింద సీట్లు, పైన బెర్తులూ! అరుణాచల్‌ప్రదేశ్‌లో 'ఏఆర్ 20డీ 0487' నంబరుతో రిజిస్టరైంది. బుధవారం సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ జిల్లా జగిత్యాలలో బయలుదేరింది. తెల్లారేసరికి... గమ్యస్థానం నెల్లూరు జిల్లా కలిగిరి చేరాలి. అందులో ఎక్కువమంది ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతానికి చెందిన వారే ఉన్నారు. అందులోనూ అత్యధికులు తెలంగాణలో స్థిరపడిన భవననిర్మాణ కార్మికులు, వారి కుటుంబ సభ్యులే! గురువారం ఉదయం 5.44 గంటల ప్రాంతంలో బస్సు మార్కాపురం దాటి... పొదిలివైపు వెళ్తోంది. జాతీయ రహదారి... ఎన్‌హెచ్ 565పై ప్రయాణం! మరో 3 గంటల్లో కలిగిరి చేరుతుంది. అప్పటికి బస్సులో ఇద్దరు డ్రైవర్లు, ఒక క్లీనర్‌తో కలిపి మొత్తం 41 మంది ప్రయాణికులున్నారు. బస్సు... రాయవరం సమీపంలోని పలకల గనుల దగ్గర రోడ్డు డౌన్‌కు దిగుతోంది! అక్కడ మలుపు కూడా ఉంది. ఏమయిందో ఏమో... బస్సు డ్రైవర్ యువరాజ్ మలుపు దగ్గర అవసరమైనదానికంటే ఎక్కువగా కుడివైపునకు తిప్పాడు. అదే సమయంలో... ఎదురుగా చీమకుర్తి నుంచి మార్కాపురానికి కంకర లోడుతో టిప్పర్ వస్తోంది. తనకు 'అప్' కావడంతో టిప్పర్ నెమ్మదిగానే కదులుతోంది. బస్సు వేగంగా తనవైపు రావడం చూసి టిప్పర్ డ్రైవర్ కంగారు పడ్డాడు. అది ఇటువైపు వస్తోందంటూ తను స్టీరింగ్‌ను కుడివైపునకు కోశాడు. అంతే... హరికృష్ణ ట్రావెల్స్ బస్సు సరిగ్గా టిప్పర్ మధ్యలో ఉన్న డీజిల్ ట్యాంకర్ దగ్గర ఢీకొట్టింది. ఆ వేగానికి డీజిల్ ట్యాంకర్ బద్దలైంది. టిప్పర్ తిరగబడింది. మంటలు రాజుకుని క్షణాల్లోనే అటు టిప్పర్, ఇటు బస్సు... రెండింటికీ అంటుకున్నాయి. సీట్ కుషన్ల కారణంగా బస్సులో శరవేగంగా మంటలు వ్యాపించాయి.

**అద్దాలు బద్దలు కొట్టుకుని...**
ఒక్కసారిగా పెద్ద శబ్దం, మంటలు, పొగ వ్యాపించడంతో ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. బెర్తులలో ఉన్నవారు తమ పక్కనే ఉన్న అద్దాలు బద్దలుకొట్టి కిందకు దూకారు. బస్సు వెనుకవైపు అద్దాలు పగలగొట్టి మరికొందరు బయటపడ్డారు. అప్పటికప్పుడు సమయస్ఫూర్తి ప్రదర్శించి 'ఎమర్జెన్సీ ఎగ్జిట్' ద్వారా మరికొందరు కిందికి దిగారు. కిందికి వచ్చిన వారిలో కొందరు ప్రాణాలకు తెగించి మరికొందరిని కాపాడేందుకు సహాయపడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది.

**గుర్తుపట్టలేనంతగా...**
బస్సులో నుంచి బయటపడలేని అసహాయ స్థితిలో 14 మంది సజీవ దహనమయ్యారు. మంటల్లో పూర్తిగా కాలిపోయిన వారి దేహాలు నల్లటి మాంసపు ముద్దలుగా, గుర్తించడానికి వీలు లేకుండా మారాయి. ఆ మృతదేహాలను మార్కాపురం జీజీహెచ్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు వైద్యశాల వద్దకు తరలివచ్చారు. ఆనవాళ్లు కూడా లేకుండా మిగిలిన మృతదేహాలను చూసి కన్నీళ్లు పెట్టారు. డీఎన్ఏ నివేదిక వచ్చిన తర్వాత మృతదేహాలను అప్పగిస్తామని... అందుకు మరోరోజు సమయం పడుతుందని పోలీసులు తెలిపారు.

**కాలిన గాయాలూ.. విరిగిన ఎముకలు**
ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో బస్సు నుంచి కిందికి దూకడంతో పలువురికి కాళ్లు విరిగాయి. కొందరికి స్వల్పంగా కాలిన గాయాలయ్యాయి. మొత్తంగా 28మంది గాయపడగా... వారిని మార్కాపురం జీజీహెచ్‌కు తరలించారు. 15 మందిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. బస్సులో వెనుక లగేజ్ స్పేస్‌లో కొన్ని మినీ గ్యాస్ సిలిండర్లు కనిపించాయి. ప్రమాద తీవ్రతకు అవే కారణమని తొలుత భావించినా... అవి ఖాళీవని పోలీసులు నిర్ధారించారు.

# ఇరాన్ సుప్రీంని చేస్తామన్నారు

### ఆ దేశ అత్యున్నత పదవి ఇస్తామన్నారు

### నేనే ఆ ప్రతిపాదనను తిరస్కరించా

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు



**వాషింగ్టన్, మార్చి 26: మీడియా టుడే**
దాదాపు నెల రోజులుగా జరుగుతున్న అమెరికా- ఇరాన్ యుద్ధం విరమణ కోసం పరోక్షంగా చర్చలు జరుగుతున్న వేళ.. అమెరికా అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌కు తదుపరి సుప్రీం లీడర్‌గా తనను నియమిస్తామని చెప్పారని.. కానీ, తాను ఆ ప్రతిపాదనను తిరస్కరించానని వెల్లడించారు. బుధవారం రాత్రి నిర్వహించిన నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెషనల్ కమిటీ విందులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'వాళ్లు (ఇరాన్) అనధికారికంగా మా ముందు స్పష్టమైన ప్రతిపాదన పెట్టారు. వారి తదుపరి సుప్రీంలీడర్‌గా నన్ను నియమిస్తామని చెప్పారు. కానీ, నాకు ఆ పదవి అవసరం లేదని చెప్పాను' అని పేర్కొన్నారు. ఇరాన్‌తో పరోక్షంగా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. సైనికపరంగా ఇరాన్‌ను ఇప్పటికే పూర్తిగా నాశనం చేశామని, ఇక ఆ దేశం కోలుకునే పరిస్థితి లేదని అన్నారు. 'మనం భారీ విజయం సాధించబోతున్నాం. వాళ్లు భయపడుతున్నారు. అందుకే చర్చలకు వచ్చారు. ఒప్పందం కోసం అడుక్కుంటున్నారు. సొంత ప్రజలనే చంపుకోవాల్సి వస్తుందని భయపడుతున్నారు' అని ట్రంప్ పేర్కొన్నారు.

**చర్చలు జరుపుతూనే.. లేదంటున్నారు**
ఇరాన్ తమతో చర్చలు జరుపుతూనే.. బయటకు మాత్రం అలాంటిదేమీ లేదని ఖండిస్తోందని ట్రంప్ విమర్శించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో ఆయన ఓ పోస్టు పెట్టారు. 'ఇరాన్ ప్రతినిధులు చాలా విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు. డీల్ కోసం ఒకవైపు మమ్మల్ని అడుక్కుంటూ.. బయటకు మాత్రం అమెరికా ప్రతిపాదనల కోసం ఎదురుచూస్తున్నామని చెబుతున్నారు. వాళ్ల ప్రకటన పూర్తిగా తప్పు. ఆలస్యం కాకముందే చర్చల గురించి సీరియస్‌గా ఆలోచించుకోవాలి. లేదంటే వారికి మళ్లీ తిరిగి చూసే అవకాశం రాకపోవచ్చు' అని ట్రంప్ హెచ్చరించారు. గురువారం క్యాబినెట్ భేటీకి ముందు నిర్వహించిన మీడియా సమావేశంలోనూ ఆయన ఇదే విధమైన వ్యాఖ్యలు చేశారు. యుద్ధ విరమణ ఒప్పందానికి త్వరపడుతున్నది ఇరానేనని.. తాము కాదని తెలిపారు. వెనెజువెలా అధ్యక్షుడు నికొల స్ మదురోను అమెరికా అపహరించిన సమయంలో కూడా.. ఆ దేశానికి తానే అధ్యక్షుడిని అవుతానని ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్‌లోని కీలక నాయకులందరినీ చంపివేస్తూ వస్తున్న ఇజ్రాయెల్.. ఇద్దరిని మాత్రం మినహాయించినట్లు సమాచారం. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి, ఆ దేశ పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బాకర్ ఖలీబ్జ?ఫలను తన హిట్‌లిస్టు నుంచి తప్పించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. పాకిస్థాన్ విజ్ఞప్తితో ఈ ఇద్దరు నేతలను చంపబోమని అమెరికా హామీ ఇచ్చిందని, దీంతో ఇజ్రాయెల్ కూడా వారిని తన హిట్‌లిస్టు నుంచి తప్పించిందని తెలిపింది. ఈ ఇద్దరు నేతలను కూడా చంపివేస్తే చర్చలు జరపడానికి ఇరాన్ తరఫున ఎవరూ ఉండరని చెప్పి పాకిస్థాన్ ఒప్పించిందని అమెరికా అధికార వర్గాలు తెలిపాయి.

# బోధనాస్పత్రులు అధికారుల చేతికి..

## ఇందుకు ప్రత్యేకంగా ఓ విభాగం ఏర్పాటు

### డాక్టర్లకు కేవలం చికిత్సలు, రోగుల బాధ్యతే

### టీచింగ్ కాలేజీలకూ ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్

### అక్కడి ప్రొఫెసర్లు సర్జరీలు చేస్తే ఇన్సెంటివ్‌లు

### విద్య, వైద్యానికి ఒక్క రూపాయి కూడా కోత పెట్టం

### మా హయాంలో ఆస్పత్రుల బకాయిలు 127 కోట్లే

### గత సర్కారు బకాయిలను కలిపితే రూ.727 కోట్లు

### గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్‌నూ తినేశారు

### శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, మార్చి 26 మీడియా టుడే**
ప్రభుత్వ ఆస్పత్రులు, వాటి అనుబంధ వైద్య కళాశాలల నిర్వహణ బాధ్యతను గ్రూప్-1, 2 అధికారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శాసనసభలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. "పెద్ద పెద్ద చదువులు చదువుకున్న డాక్టర్లకు ఆస్పత్రుల నిర్వహణ బాధ్యతలు ఇస్తే.. ఊడ్చేవాళ్లు.. తుడిచేవాళ్లు.. మిగతా సిబ్బంది వచ్చిన్రా లేదా అని చూసుకోవడానికే సరిపోతోంది. రోగులకు చికిత్స చేయడంతోపాటు నర్సు వచ్చిండా.. వాచ్‌మెన్ వచ్చిండా.. పార్కింగ్ ఎలా ఉంది తదితరాలన్నీ చూసుకోవాల్సి వస్తోంది. వాళ్లు చదువుకున్న చదువుకు, మైండ్ సెట్‌కు, వాళ్ల వ్యవహార శైలికి ఈ బాధ్యత సరిపోదు. చికిత్సను, ఆస్పత్రి నిర్వహణను వేరు చేయాలనుకుంటున్నాం. ఇందుకు ప్రత్యేకంగా ఒక వింగ్ ఏర్పాటు చేస్తాం. ప్రత్యేకంగా గ్రూప్-1, 2 అధికారులను నియమించి నిర్వహణ బాధ్యత అప్పగిస్తాం. రోగులకు చికిత్స బాధ్యతను ప్రొఫెషనల్ డాక్టర్లకు అప్పగించాలనుకుంటున్నాం" అని ప్రకటించారు. వైద్యాన్ని, ఆస్పత్రుల నిర్వహణను వేరు చేయాలని అనుకుంటున్నామని చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ అంశంపై బీఆర్ఎస్ ఉప నేత హరీశ్ రావుతోపాటు పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి జవాబిచ్చారు. "నిధుల సమస్య వస్తే ఇంకెక్కడైనా కోత విధిస్తాం. కానీ, పేదల విద్య, వైద్యం విషయంలో ఒక్క రూపాయి కూడా కోత పెట్టం. విద్య, వైద్యమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం. ప్రజలకు పోషకాహారాన్ని అందించనున్నాం. నాణ్యమైన, నైపుణ్య విద్యనూ అందిస్తాం. ఇందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం" అని తెలిపారు. రాష్ట్రంలోని టీచింగ్ కాలేజీలకు ఆరోగ్యశ్రీ రోగులు రావడం లేదని, రోగులు వెళ్లే ఆస్పత్రుల్లో నిపుణులు లేరని, ఈ సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీచింగ్ కాలేజీలకు ఆరోగ్యశ్రీ రోగులను పంపించాలని భావిస్తున్నామని, అప్పుడు అక్కడి విద్యార్థులకూ మరింత అవగాహన పెరుగుతుందని తెలిపారు. టీచింగ్ ఆస్పత్రులకూ ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తామని, అక్కడ చికిత్సలు చేసే ప్రొఫెసర్ డాక్టర్లకు ప్రత్యేక ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని భావిస్తున్నామని వెల్లడించారు. "ఆరోగ్యశ్రీ కింద 2014 నుంచి 2023 డిసెంబరు 6వ తేదీ దాకా ప్రతినెల సగటున గత ప్రభుత్వం రూ.52 కోట్లు ఖర్చు పెట్టింది. మేం గత 27 నెలలుగా ప్రతినెల రూ.89 కోట్లు ఖర్చు పెట్టాం. బకాయిల వారసత్వం వారి (బీఆర్ఎస్) నుంచే వచ్చిందే. వాళ్ల బకాయిల భారాన్ని మోస్తూనే.. ఈ పథకం కింద రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పరిమితిని పెంచాం. మేం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకూ రూ.2,408 కోట్ల చెల్లింపులు చేశాం. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927.99 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1480.52 కోట్లు చెల్లించాం. ప్రస్తుతం రూ.727.75 కోట్ల బకాయిలున్నాయి. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన బకాయిలు తీసేస్తే.. మా ప్రభుత్వ హయాంలో చెల్లించాల్సిన బకాయిలు రూ.127 కోట్లే. పాత బకాయిలను వదిలించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాం" అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. వీటిలోనూ ప్రభుత్వ ఆస్పత్రులకే రూ.496 కోట్ల బకాయిలు ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రుల బకాయిలు కేవలం రూ.231 కోట్లు మాత్రమేనని, ప్రైవేట్‌లో బకాయిలు తక్కువేనని చెప్పారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయడం లేదనేది అపోహ మాత్ర మే అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా దుర్వినియోగం చేశారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 27 నెలల్లో రూ.2,046 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఇచ్చామని, ఆరోగ్యశ్రీ కింద ఇచ్చిన రూ.2,400 కోట్లను కలుపుకొంటే పేదల వైద్యానికి రూ.4,500 కోట్లను ఖర్చు చేశామని వివరించారు.


# ఇంధన కొరత లేదు

### దేశంలో 60 రోజులకు సరిపడా పెట్రో నిల్వలు

### సరఫరాలో ఆటంకాలు లేవు

### 40కి పైగా ప్రపంచ సరఫరాదారుల నుంచి క్రూడ్ ఆయిల్ వస్తోంది

### తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు.. కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ




**న్యూఢిల్లీ, మార్చి 26: మీడియా టుడే**
దేశంలో ఇంధన కొరత లేదని కేంద్ర ప్రభుత్వం మరోమారు స్పష్టం చేసింది. దేశంలో 60 రోజులకు సరిపడా పెట్రో నిల్వలు ఉన్నాయని వెల్లడించింది. ఇంధనం విషయంలో భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది. ఆయిల్ సరఫరాలో కూడా ఎలాంటి ఆటంకాలు లేవని తెలిపింది. అన్ని రిటైల్ అవుట్‌లెట్లలో చాలినంత నిల్వలు ఉన్నాయని చెప్పింది. ఇంధన కొరత ఉందంటూ కొందరు సృష్టిస్తున్న వదంతులను నమ్మవద్దని, భయపడొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర చమురు, సహజవాయు మంత్రిత్వ శాఖ గురువారం ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో వివరాల ప్రకారం.. "హోర్ముజ్ జలసంధి వద్ద ఆందోళనకర పరిస్థితులు ఉన్నప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా 40 మంది సరఫరాదారుల నుంచి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముడి చమురు దేశానికి వస్తోంది. దేశంలోని ఆయిల్ రిఫైనరీలు కూడా వంద శాతం సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దేశంలో అందరికీ సరిపోయేలా 60 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ, రిజర్వు నిల్వలతో కలిపి 74 రోజులకు సరిపోతుంది. ఇంధన నిల్వలు ఆరు రోజులకు మాత్రమే సరిపోతాయంటూ ఆన్‌లైన్‌లో తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కొన్ని పోస్టులు, వీడియోలతో ప్రజల్లో లేనిపోని భయాన్ని సృష్టిస్తున్నారు. అధికారిక సమాచారంపై మాత్రమే ప్రజలు ఆధారపడాలి. పశ్చిమాసియా సంక్షోభం మొదలై 27 రోజులైంది. దేశంలో రెండు నెలల పాటు స్థిరంగా సరఫరా చేయడానికి సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయి. అదనంగా నిల్వలు సేకరించడానికి కూడా తగిన చర్యలు తీసుకున్నాం. వచ్చే నెలలకు కూడా ఇంధన భద్రత కల్పిస్తాం. అన్ని అవుట్‌లెట్లు సాధారణంగానే నడుస్తున్నాయి. ఇంధన సరఫరాలో ఎక్కడా పరిమితులు లేవు. అతి పెద్ద రిఫైనరీలు కలిగిన దేశాల్లో భారత్ ఒకటి. పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో మన దేశం ప్రధాన పాత్ర పోషిస్తోంది. సోషల్ మీడియాలో వదంతులతోనే ప్రజలు భయపడి పెట్రోల్ బంకులకు క్యూ కడుతున్నారు.

# నేడు భద్రాద్రి రామయ్యకు కల్యాణం..

### రేపు మహాపట్టాభిషేకం..

### కల్యాణ వేడుకకు హాజరై పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం

**భద్రాచలం, మార్చి 26 మీడియా టుడే**
శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శుక్రవారం జరిగే సీతారాముల కల్యాణోత్సవం, శనివారం జరిగే శ్రీరామ మహా పట్టాభిషేకం కోసం భద్రాద్రి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. మిథిలా స్టేడియంలో శిల్పకళాశోభిత కల్యాణ వేదికపై సీతారాముల పరిణయ వేడుక శుక్రవారం అట్టహాసంగా జరగనుంది. కల్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తజనం భారీగా భద్రాద్రికి చేరుకుంటున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది. కల్యాణ వేడుక నిర్వహించే మిథిలా స్టేడియంలో భక్తుల కోసం చలువ పందిళ్లు వేశారు. కల్యాణ మండపాన్ని పుష్పమాలలతో అందంగా అలంకరించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు కల్యాణ ఏర్పాట్లను పరిశీలించారు. గతేడాది మాదిరిగానే కల్యాణ మండప ప్రాంగణంలో ఎండ వేడి నుంచి భక్తులు సేద తీరేందుకు పొగ మంచు సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు.

పలు చోట్ల తాత్కాలిక విశ్రాంతి మందిరాలను ఏర్పాటు చేశారు. 2వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది బందోస్తులో ఉన్నారు. దేవస్థానం అధికారులు భక్తుల కోసం 3లక్షల లడ్డూలు, 5లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లను సిద్ధం చేశారు. భక్తులకోసం తెలుగు రాష్ట్రాల నుంచి 406 బస్సులను నడుపుతున్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ

## ఇన్స్పెక్టర్ మోహన్ బాబు




మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని ఇన్స్పెక్టర్ మోహన్ బాబు అన్నారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా పోలీసుశాఖ రూపొందించిన మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని మిర్చి మార్కెట్ లో రైతులకు, ట్రకు డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

# శిశుమందిర్ లో శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, మార్చి 26 :**
కరీంనగర్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల లో శ్రీ రాముని మహోన్నత గుణాలను స్మరించుకుంటూ, ఆయన ఆదర్శాలను ఆచరణలో పెట్టే సంకల్పంతో శ్రీ సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ధర్మానికి ప్రతీకగా నిలిచిన శ్రీ రాముడు సత్యం, కర్తవ్యనిష్ఠ, వినయం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రపంచానికి చూపించాడు. అదే విధంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం విద్యతో పాటు విలువలను బోధిస్తూ, సమాజానికి ఆదర్శ పౌరులను తీర్చిదిద్దడంలో విశేష పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం పరిధిలో 176 పాఠశాలలు, 44,000 మంది విద్యార్థులు, 2,600 మంది ఉపాధ్యాయులు మరియు సిబ్బంది, 5 లక్షలకు పైగా పూర్వ విద్యార్థులతో విశాలమైన విద్యా వృక్షంగా ఎదిగి దేశ అభివృద్ధికి తోడ్పడుతోంది అని వక్త ఎలగందుల సత్యనారాయణ ఉద్ఘాటించారు.కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం మరియు శిశుమందిర్ పాఠశాలలు



భవిష్యత్తులో కూడా విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కట్టుబడి పనిచేస్తాయని పాఠశాల ప్రధానాచార్యులు రణధీర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, మెచినేని దేవేందర్ రావు, తాటి రాజేశ్వర్ రావు, కొత్తూరి ముకుందం, శ్రీరామోజు రవి, గట్టు రాంప్రసాద్, ఆచార్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# టిప్పర్ లారీని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

**- పదిమంది సజీవ దహనం - మృతులంతా ఆంధ్ర వలస కార్మికులే**

**- జిల్లాలో ఎక్కడ కూడా ట్రావెల్స్ కార్యాలయం లేవు - ధరూర్ వద్దగల ఓ పెట్రోల్ బంక్ లో బస్సు నిలుపుతారని అంటున్న స్థానికులు**

**- ప్రవేట్ ట్రావెల్స్ బస్సులపై జిల్లా రవాణాశాఖ అధికారుల పర్యవేక్షణ కోరవడిందా - జిల్లా మీదుగా పామూరు, కనిగిరి దర్శి తదితర ప్రాంతాలకు ప్రయాణం**

**- ప్రతిరోజు జిల్లా నుండి రెండు బస్సులు ప్రయాణిస్తాయి- మార్కాపురం జిల్లా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**



జగిత్యాల మీడియా టుడే– మార్చి 26

జగిత్యాల జిల్లా నుండి ప్రతిరోజూ ప్రయాణిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురై బస్సులో ప్రయాణిస్తున్న పదిమంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారు.. మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో ఉన్న క్వారీ వద్ద బస్సు అతివేగంగా ప్రయాణిస్తూ మూలమలుపు వద్ద టిప్పర్ లారీని ఢీకొనడంతో టిప్పర్ డీజిల్ ట్యాంకర్ పేలి బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సులో 40 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం.. పదిమంది సజీవ దహనమయ్యారు..ఈ బస్సు హైదరాబాద్ నుండి పామూరు వెళ్తుందని ప్రత్యక్ష సాక్షుల సమాచారం..వివరాల్లోకి వెళితే ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నిజామాబాద్, ఆర్మూర్,కామారెడ్డి, నిర్మల్,, జగిత్యాల తదితర ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ నుండి బతుకుదెరువు కోసం ఇక్కడికి వచ్చి తాపీమేస్త్రి వృత్తిలో కూలీలుగా జీవనం కొనసాగిస్తున్నారు ..ప్రతిరోజు జగిత్యాల లోని ధరూర్ వద్దగల ఓ పెట్రోల్ బంక్ లో ఉదయం ఈ బస్సు నిలిచి ఉంటుంది. సాయంత్రం ఈ బస్సు బయలుదేరి అదిలాబాద్, నిర్మల్, ఆర్మూర్, మెట్పల్లి ,కోరుట్ల మీదుగా జగిత్యాల ప్రయాణికులతో చేరుకొని జగిత్యాలలో కూడా ప్రయాణికులను ఎక్కించుకొని కరీంనగర్ మీదుగా ప్రకాశం జిల్లా వెళ్తుంది..ఇంకో బస్సు నిజామాబాద్, ఆర్మూర్, కామారెడ్డి, రామాయంపేట, మీదుగాహైదరాబాద్నుండిఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు, వింజమూరు,పామూరు, కనిగిరి, మార్కాపురం, దర్శి, వినుకొండ, తదితర ప్రాంతాలకు వెళుతుంది..

**అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం..**
ఈ ప్రవేట్ ట్రావెల్స్ బస్సు కు ఎక్కడ కూడా జగిత్యాల జిల్లాలో కార్యాలయాలు లేకపోవడం గమనించాల్సిన విషయం..ప్రతిరోజు దాదాపు రెండు నుండి మూడు ప్రైవేట్ ట్రావెల్ బస్సులు జగిత్యాల జిల్లా గుండా ప్రయాణిస్తున్న సంబంధిత జిల్లా రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ లోనే ఆ బస్సులు ప్రయాణిస్తున్నయా..? ఈరోజు ప్రమాదం జరిగింది దాదాపు 10 మంది సజీవ దహనం అయ్యారు.. క్షణాల్లో వారి ఆయుషు తీరిపోయింది.. ఇలాంటి ప్రమాదాలు జరిగితే సంబంధిత ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందజేస్తున్నాయా..?బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నప్పుడు బస్సు డ్రైవర్ వేగంపై నియంత్రణ కోల్పోయాడు..జిల్లాలోని ఆంధ్ర వలస కార్మికులు ప్రయాణికులు ప్రతిరోజు ఈ ట్రావెల్స్ బస్సులలో ప్రయాణిస్తుంటే వారు ప్రయాణిస్తున్న బస్సు లు ఫిట్నెస్ కలిగి ఉన్నాయా..? ఇన్సూరెన్స్ సంబంధిత పత్రాలు కలిగి ఉన్నాయా..? సురక్షితంగా ఉన్నాయా..? సుశిక్షితులైన డ్రైవర్లు ఆ బస్సులను నడుపుతున్నారా అనే కోణంలో సంబంధిత జిల్లా అధికారులు విచారించాల్సిన అవసరం ఉంది.. అంతేకాకుండా ఆ బస్సులు ఈ దారులలో ప్రయాణిస్తున్నప్పుడు వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉంది.. వారి పర్యవేక్షణ లోపించినట్లయితే ఇలాంటి ప్రమాదాలు జరిగి ఎంతోమంది పేద వలస కూలీలు ఈ విధంగా మరణిస్తారు.. ఆ మరణించిన కుటుంబాలకు కనీస ఇన్సూరెన్స్ , నష్టపరిహారం రావాలంటే రవాణా శాఖ అధికారులు ఆ బస్సులను తనిఖీ చేయడమే కాకుండా కచ్చితంగా బస్సులు ఏ ఏ ప్రాంతాలలో ఆగుతున్నాయో ఆ ప్రాంతాలలో వాటి కార్యాలయాలు కూడా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు

# మార్చి 29న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం

## ముందుగా కార్యకర్తల సన్నాహక సమావేశం

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన ఈ నెల 29న తెలుగుదేశంపార్టీ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సమావేశంలో రామనాథం మాట్లాడుతూ. ..1982 మార్చి 29న దివంగత నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తెలుగువారి ఆత్మగౌరవం, పేదలు, రైతుల సంక్షేమం కోసం ఈ పార్టీని స్థాపించారని అనతి కాలంలోనే పార్టీ అధికారంలోకి తెచ్చి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎన్టీఆర్ నాటి నుంచి నేటి చంద్రబాబు దాకా బడుగు బలహీన వర్గాల ప్రజలను అభివృద్ధి పరిచిన పార్టీ అని గుర్తు చేశారు. అనంతరంఖమ్మం పార్లమెంట్ పరిదిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించనున్న కార్యక్రమాలపై అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిలు, ఆయా నాయ కులతో చర్చించి జెండా పండుగను కన్నుల పండు గగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండబాల కర్ణాకర్, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, కన్నేటి పృథ్వి, నాగండ్ల లక్ష్మణ్, గుండెపిన్ని నాగేశ్వరరావు, రవీందర్, కర్నాటి సీతారాములు, మురళి, బోడేపూడి రవి, కృష్ణమాచారి, యల్లంకి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# రాజయోగి షాపింగ్ మాల్ యాజమాన్యంచే హనుమాన్ జెండాలు పంపిణీ



**మందమర్రి / మీడియా టుడే ,మార్చి 26 2026:**
రానున్న శ్రీరామనవమిని పురస్కరించుకొని మందమర్రి లోని రాజయోగి షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 11 గంటలకు పాల చెట్టు సమీపంలోని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో భక్తులకు 265 హనుమాన్ జెండాలు పంపిణీ చేసినట్లు షాపింగ్ మాల్ యజమాని మెరుగు రాజు , నర్మదలు తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ భక్తులకు ఏదో విధమైన సేవలు చేస్తున్నట్లు రాజు తెలిపారు. మందమర్రి లోని కస్టమర్లు తమను ఆదరిస్తున్నందుకు దేవుడు తమకు ఆదరణ చూపిస్తున్నందుకు తమ వంతు సహాయంగా ఈ సేవ చేస్తున్నట్లు వారు ఆనందం వ్యక్తం చేశారు ఇలాగే ప్రతి పండుగలకు ఏదో ఒక సేవ చేస్తున్నమని వినాయక చవితి సందర్భంగా వినాయక ప్రతిమలు భక్తులకు పంపిణీ చేశామని వారన్నారు. దసరా దీపావళి ఉగాది పండుగలకు కూడా మందమర్రి వాసుల సౌకర్యార్థం తక్కువ రేట్లకే వస్త్రాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు.

# నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి డివైఎఫ్ఐ

**వలిగొండ మార్చ్ 26 మీడియా టుడే**




మండల కేంద్రంలో గురువారం అరెస్టులతో ప్రజా ఉద్యమాలను అణచి వేయలేరు డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని,ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగులకు ఇచ్చిన నిరుద్యోగ భృతి 4000 రూపాయలు హామీని అమలు చేయాలని,రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని నిరోద్యోగుల సమస్యలపైన అసెంబ్లీ లో చర్చించాలని ఈరోజు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి హాజరు కాకుకుండా ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని ఈ అక్రమ అరెస్టులను ఖండించాలన్నారు.అరెస్ట్ అయిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు ద్యానబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# అత్యాధునిక పిఐఇఎమ్ విధానంతో అరుదైన క్యాన్సర్ వ్యాధి బాధితుడికి ఉపశమనం




**మిర్యాలగూడ, మార్చి 26 (మీడియా టుడే):**
మిర్యాలగూడ పట్టణంలో యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల బృందం మీడియా సమావేశం నిర్వహించారు. నల్లగొండ జిల్లాకు చెందిన 20 ఏళ్ల యువకుడికి అరుదైన రక్త క్యాన్సర్ అయిన అక్యూట్ ప్రోమైలోసిటిక్ లుకేమియా నిర్ధారణ కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. జ్వరం, రక్తస్రావ లక్షణాలతో ఆసుపత్రికి చేరిన యువకుడికి యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు సకాలంలో చికిత్స ప్రారంభించి, ఆధునిక వైద్య పరీక్షలతో వ్యాధిని నిర్ధారించి, ఏటీఆర్ఏ, ఆర్సెనిక్ ఆధారిత కెమోథెరపీ అందించామన్నారు. చికిత్స సమయంలో రోగికి రక్తం, ప్లేట్లెట్ మార్పిడి, యాంటీబయోటిక్స్, యాంటీఫంగల్స్ అందించాము. బహు శాఖల వైద్య బృందం సమన్వయంతో రోగిని నిరంతరం పర్యవేక్షించి, చికిత్సకు రోగి మంచి స్పందన చూపడంతో ఆరోగ్యం క్రమంగా మెరుగుపడిందనీ, చివరకు రోగిని స్థిరమైన ఆరోగ్య స్థితిలో డిశ్చార్జ్ చేసి ఫాలోఅప్‌కు సూచించామన్నారు. ఈ ఘటన యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక క్యాన్సర్ వైద్య సేవలకు మరో ఉదాహరణగా నిలిచిందని మలక్ పేట్ యశోదా హాస్పిటల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ వ్యాధి వైద్య నిపుణులు డా. వంశీ కృష్ణా రెడ్డి, యశోద ఆసుపత్రి, మలక్ పేట్, వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో మూడు రోజుల కస్టడీ ముగిసింది

**రంగారెడ్డి జిల్లా...**
మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మాలను ఈనెల 23వ తేదీ సాయంత్రం 4.30 నిమిషాలకు కస్టడీకి అప్పగిస్తూ రాజేంద్రనగర్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ఈనెల 24వ తేదీన ఉదయం పైలెట్ రోహిత్ రెడ్డి, రితేష్ రెడ్డి నమిత్ శర్మాలను శంషాబాద్ రూరల్ పోలీసులు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి సిట్ అధికారులకు అప్పగించారు.ఈరోజు సాయంత్రం 4.30 గంటలకు కోర్టు ఇచ్చిన కస్టడీ గడువు ముగుస్తుండడంతో ఉప్పర్ పల్లి కోర్టు కుతరలించారు

మీడియా టుడే
శుక్రవారం, మార్చి 27, 2026

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**పెండింగ్లో ఉన్న 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి**

**పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు పులి రాఖి**




**కోదాడ, మార్చి 26 (మీడియా టుడే)–:**
ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ విద్యా సంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు పులి రాఖి పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం పెండింగ్ ఫీజులను విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు అండదండగా ఉంటామని, పెండింగ్ లో ఉన్న ఫీజులను చెల్లిస్తామని ఫీజులు బకాయిలు లేకుండా ఎప్పటికప్పుడు విడుదల చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులకు న్యాయంగా రావాల్సిన పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ గురించి కనీసం మాట్లాడే పరిస్థితి కూడా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి నేడు 8.2 శాతం బడ్జెట్ కేటాయించటం దేనికి నిదర్శనం అని వారు ప్రశ్నించారు. తెలంగాణ విద్యా కమిషన్ కూడా 18 శాతం నిధులు కేటాయించాలని సూచించినప్పటికీ సగం మాత్రమే బడ్జెట్ కేటాయించడం మూలంగా విద్యార్థులకు ప్రభుత్వ విద్యతో పాటు ఉన్నత విద్యలు చదువుకోలేని పరిస్థితి నెలకొంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పెండింగ్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ నాయకులు ఉదయ్, కిరణ్, లక్ష్మణ్, నితీష్ కుమార్, గోపి, నిఖిల్, సురేష్, మహేష్, సంతోష్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపల్ 19 వార్డు లో డ్రైనేజీ లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**వార్డులో డ్రైనేజీ సమస్యలు చైర్మన్, కమిషనర్ దృష్టికి తెచ్చిన కౌన్సిలర్ కోటి రెడ్డి**

**సమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తానని**

**చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు హామీ**

**పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు**

**కోదాడ, మార్చి 26 (మీడియా టుడే)–:**



కోదాడ మున్సిపల్ పరిధి లోని 19 వార్డు లో గుడిబండ రోడ్డు, వార్డు పరిధి లోని పలు వీధుల్లో డ్రైనేజీ సమస్యల ను అవార్డు కౌన్సిలర్ కొల్ల కోటి రెడ్డి గురు వారం మునిసిపల్ చైర్ పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు, కమిషనర్ రమాదేవి లకు క్షేత్ర స్థాయిలో చూపించారు. వార్డు లో డ్రైనేజీ సమస్య ప్రధానంగా ఉందని వెంటనే నిధులు మంజూరు నిధులు మంజూరు చేయించి పరిష్కరించాలని కోరారు. వార్డు సమస్యలను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమస్య పరిష్కారానికి కార్యాచరణను సిద్ధం చేయాలని కమిషనర్ రమాదేవికి సూచించారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య మే ప్రధాన లక్ష్యమని చైర్ పర్సన్ పేర్కొన్నారు. మంచినీటి ఎద్దడి నివారణ కూడా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలర్లు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో సమస్యలను పరిష్కరిస్తారు అన్నారు.

## "మీడియా టుడే" క్యాలెండర్ ఆవిష్కరించిన బీటీపీఎస్ సీఈ బిచ్చన్న



**మణుగూరు,మార్చి 26(మీడియా టుడే):**
ప్రజలకు సమగ్ర సమాచారాన్ని అందించడంలో పత్రికలు ముఖ్య మైన పాత్ర పోషిస్తున్నాయని బీటీపీఎస్ సీఈ బిచ్చన్న అన్నారు. గురువారం "మీడియా టుడే" క్యాలెండర్ను సీఈ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియా టుడే పత్రిక పనితీరును అభినందిస్తూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్న మీడియా టుడే మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పత్రిక యాజమాన్యం ఇదే విధంగా నిష్పక్షపాతంగా, నాణ్యమైన వార్తలను అందిస్తూ ముందుకు సాగాలని అన్నారు. పత్రిక యాజమాన్యానికి ,జిల్లా బ్యూరో వాసు,ఇతర పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యూరో వాసు, మనం స్టాలిన్, నిజం సత్యనారాయణ, దిశ బాబీ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో రేడియం స్టిక్కర్ల బాదుడు

### బోరుమంటున్న వాహనచోదకులు - మీటరు కు రూ.150 చొప్పున ఫీజులు





**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**
ఖమ్మం : రవాణా శాఖలో రేడియం స్టిక్కర్ల బాదుడు మొదలైంది. ఈ పద్ధతి బుధవారం నుంచి నెలకొంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం క్యూఆర్ కోడ్ పేరుతో వాహనాలకు రేడియం స్టిక్కరింగ్ ప్రైవేట్ ఏజన్సీలకు అప్పగించింది. వాహనాలకు రేడియం స్టిక్కరింగ్ కలిగి ఉంటే,రాత్రి వేళల్లో రోడ్డుపై వచ్చే ఎదుటి వాహనదారులకు స్టిక్కర్ రీఫ్లెక్షన్ కండ్లపై పడి.. ప్రమాదాలు నివారించ వచ్చునే ఉద్దేశ్యంతో,వాహనాలకు రేడియం స్టిక్కర్ విధానాన్ని తప్పనిసరి అని రోడ్డుభద్రత నియమల్లో ప్రవేశ పెట్టింది. ఈ విధానాన్నిబుధవారం నుంచి సదరు ఏజన్సీ బాద్యులకు ఆయా రవాణా కార్యాలయాల్లో వాహనాలకు "క్యూ ఆర్ కోడ్" పేరుతో స్టిక్కరింగ్ బాదుడు ను షురూ చేశారు. దింతో ఖమ్మం జిల్లా రవాణా శాఖ ఆఫీస్ కు వాహనదారులు తమ వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్(ఎఫ్సి) నిమిత్తం వచ్చే వారు తప్పనిసరిగా స్టిక్కరింగ్ వేయించుకుంటేనే సర్టిఫికెట్ పొందుతారని,లేదంటే రాదని బాద్యులు చెప్పడంతో నోరెల్లపెడుతున్నారు. సదరు ఏజన్సీ బాద్యులు ఆయా కేటగిరికి చెందిన వాహనాల కొలతలు తీసుకుని,స్టిక్కరింగ్ వేసి అట్టి వాహనాల ఫోటో కొలతలు,వాహన నెంబర్,చెల్లించిన ఫీజు ఆన్లైన్ లో నమోదు చేస్తేనే ఫిట్నెస్ సర్టిఫికెట్ చేతికొస్తోంది. లేదంటే ఫిట్నెస్ సర్టిఫికెట్ ప్రాసెస్ ముందుకెళ్తోంది. లేదంటే వాహనాలు ఆన్ ఫిట్ గా ఉండి పోతాయి. వాహనదారులు మీటర్ స్టిక్కరింగ్ కు రూ.150 ల చొప్పున ఎంత కొలత ఉంటే అంతా చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ఆర్టీసీ సంస్థకు చెందిన రెండు బస్సులు ఫిట్నెస్ కోసం రవాణా శాఖ ఆఫీస్ కు రాగా,సదరు ఏజన్సీ బాద్యులు కొలతలు వేసి క్యూఆర్ కోస్ స్టిక్కరింగ్ కు రూ.7 వేలు చెల్లిస్తేనే ఫిట్నెస్ జారీ చేస్తారని చెప్పడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. ఆల్రెడీ ఆ బస్సులకు స్టిక్కరింగ్ ఉండగా,మళ్ళీ స్టిక్కరింగ్ అవసరమా అని ఏజన్సీ బాద్యులను అడిగితే, ఐనా వేయించుకోవాల్సిందేనని హుకుం జారీ చేశారు. సమయానికి చేతిలో డబ్బులు లేని వాహనదారులు తమ వాహనాలను ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండానే రోడ్డు ఎక్కిస్తున్నారు. వాహనదారులపై పడనున్న ఆర్థిక భారంప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్టిక్కరింగ్ ప్రైవేట్ ఏజన్సీ విధానంతో వాహనాల ఫిట్నెస్ నిమిత్తం వచ్చే యజమానులపై పెను ఆర్థిక భారం పడనుంది. గతంలో ఆటో,బస్సు,లారీ,కారు ఇతరేతర వాటిపై పూర్తిగా రేడియం స్టిక్కరింగ్ వేయించినప్పటికి రూ.1000 లు ఖర్చు దాటేది కాదని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కొత్త పాలసీ విధానంతో చిన్న వాహనానికి రూ.2 వేల నుంచి పెద్ద వాహనంకు రూ.7 వేలు వాహనదారులకు అదనపు ఫీజు భారంగా మారింది. ఈ విధానం ఇప్పుడు వాహనదారులకు తలనొప్పిగా మారింది. తొలుత వాహనదారులకు అవగాహన కల్పించక పోవడంతో,ఫిట్నెస్ నిమిత్తం కార్యాలయానికి వెళ్లిన వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఆర్థిక స్థోమత ఉన్న కొందరు వాహనాదారులు స్టిక్కరింగ్ వేయించుకుని రోడ్డు భద్రత నియమాలు పాటిస్తున్నారు. అస్థోమత లేని వారు ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకపోతే ఏమవుద్దిలే అని నిస్సహాయ స్థితిలో వాహనాలను రోడ్డు ఎక్కిస్తున్నారు. తక్షణమే రేడియం స్టిక్కరింగ్ కొలతల విధానా ఏజన్సీ నిర్వహణను ప్రభుత్వం రద్దు చేయాలని ఆయా ప్రజా,కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వంకొత్తగా ప్రవేశ పెట్టిన రేడియం స్టిక్కర్ పాలసితోరెండు దశాబ్దాలుగా ఖమ్మం రవాణా శాఖ కార్యాలయ ఆరుబయట వాహనాలకు రేడియం స్టిక్కర్ తో పాటు పెయింట్ వేసి జీవనాధారం పొందే పలువురు కార్మికులు ఉపాధి కోల్పోవాల్సి వస్తోంది. రవాణా శాఖ ఆఫీస్ కు ఫిట్నెస్ నిమిత్తం వచ్చే వాహనాలకు స్టిక్కర్ వేస్తూ జీవనాధారం పొందే కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. బయట స్టిక్కరింగ్ పైనే ఆధారపడి జీవనోపాధి పొందే కార్మికులు ఎంత పెద్ద వాహనానికి అయిన రూ.1000 లు ఛార్జ్ చేసి స్టిక్కరింగ్ వేసేవారు. ఇప్పుడు వారు ఉపాధి కోల్పోయారు. ప్రభుత్వం స్టిక్కరింగ్ బాధ్యతను ప్రైవేట్ ఏజన్సీకి అప్పగించడంతో వాహనాదారుల జేబుకు చిల్లు పడుతోందని వాహనదారులు వాపోతున్నారు.

# దక్షిణ అయోధ్యగా భద్రాచలం అభివృద్ధి

**- అన్ని సౌకర్యాలు కల్పిస్తాం : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**కల్యాణం, మహా పట్టాభిషేకం ఏర్పాట్లపై మంత్రి సమీక్ష.**

**దేవస్థానం అభివృద్ధికి రూ.351 కోట్లు మంజూరు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి25(మీడియా టుడే):**
భక్త రామదాసు నిర్మించిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం "దక్షిణ అయోధ్య"గా ప్రసిద్ధి చెందిందని, ఈ పవిత్ర క్షేత్రానికి దేశ విదేశాల నుంచి భారీగా భక్తులు వచ్చే అవకాశమున్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత ఒ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు .గురువారం భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం, మహా పట్టాభిషేకం ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించేందుకు హాజరుకానున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు స్వామివారి కల్యాణం, 28వ తేదీన అదే సమయాల్లో మహా పట్టాభిషేకం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.351 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. స్వామివారి కల్యాణం అనంతరం ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. దేవాలయంతో పాటు భద్రాచలం పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**పర్యాటక కేంద్రంగా భద్రాచలం అభివృద్ధి చేస్తాం - మంత్రి తుమ్మల.**

**భక్తుల సౌకర్యాల కోసం మౌలిక వసతుల అభివృద్ధి.**

**అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి - కలెక్టర్ అంకిత్.**

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రహదారులు, రైల్వే, నదీ మార్గాల అభివృద్ధిపై చర్యలు తీసుకుంటున్నామని, అమరావతి––జగదల్పూర్ మధ్య రవాణా సౌకర్యాల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గోదావరి వరదలను దృష్టిలో ఉంచుకుని కరకట్టల ఎత్తు పెంపు, ఘాట్ల నిర్మాణం, రెండో పీట నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఎస్పీ రోహిత్ రాజ్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మిథిలా స్టేడియంలో సెక్టార్ అధికారులు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తలంబ్రాల కౌంటర్లు, ప్రసాదాల కౌంటర్లు, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వైద్య సదుపాయాలు వంటి అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. శ్రీరామనవమి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

# ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ సర్వేను విజయవంతం చేయండి

### డీఈవో నాగలక్ష్మి.




**భద్రచలం,మార్చి 26(మీడియా టుడే):**
భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, జాతీయ విద్యా పరిశోధన ,శిక్షణ మండలి, రాష్ట్ర విద్యా పరిశోధన ,శిక్షణ మండలి ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 తేదీలలో జిల్లాలో ఎన్నిక చేసిన 19 పాఠశాలల్లో జరిగే ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ ను సమర్ధవంతంగా నిర్వహించాలని ఉపాధ్యాయ విద్యా కళాశాల భద్రాచలం విద్యార్థులతో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి అన్నారు. ఈ సర్వే కొరకు ఎన్నిక చేయబడిన ఛాత్రోపాధ్యాయులకు ఉపాధ్యాయ విద్యా కళాశాల, భద్రాచలంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఇటువంటి సర్వేలో పాల్గొనడం ద్వారా గ్రామస్థాయిలో పాఠశాల స్థితిగతులు అదేవిధంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఏర్పడుతుందని, దీని ద్వారా చాత్రోపా ధ్యాయులు వారి శిక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని సూచించారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ మాట్లాడుతూ ఈ సర్వే పూర్తిగా ట్యాబ్ ఆధారంగా జరుగుతుందని, ఈ ట్యాబ్ ఆధారంగా జరిగే సర్వే కొరకు చాత్రోపాధ్యాయులకు పూర్తిస్థాయిలో రెండు రోజులపాటు శిక్షణ అందించి వారికి టాబ్లు కూడా అందించి దాని ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సర్వే జిల్లాలోని ఎన్నిక చేసిన 19 పాఠశాలల్లో గల 268 విద్యార్థులపై ఈ సర్వే నిర్వహించ బడుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ భవాని మాట్లాడుతూ, ఇటువంటి సర్వేలో తమ కళాశాల విద్యార్థులు పాల్గొనటం చాలా ఆనంద దాయకమని, ఈ సర్వే ద్వారా విద్యార్థులు తమ అభ్యసనను పూర్తిస్థాయిలో మెరుగుపరచుకొని మంచి ఉపాధ్యాయులుగా సమాజంలోకి ప్రవేశిస్తారని అన్నారు. ఈ శిక్షణకు రిసోర్స్ పర్సన్స్ గా రవికుమార్, హరిదాస్ వ్యవహ రించగా సాంకేతిక నిపుణులుగా కార్తీక్, అల్లూరి రెడ్డి వ్యవహరిస్తున్నారు.

# ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య



**నేలకొండపల్లి మార్చి 26 మీడియా టుడే**

సిపిఐ(ఎం) కార్యాలయాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకే పరిమితం కాకుండా విస్తృతమైన సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక దేవాలయాలుగా వర్ధిల్లుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఉన్నం వెంకయ్య, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్రావు, సత్యసాయి సేవా సమితి చైర్మన్ గెల్లా వెంకటరమణగుప్తా అన్నారు. గురువారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో ఎన్ జి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతక్కి వెంకటరమణ రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఉన్నం వెంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో సిపిఐ(ఎం) కార్యాలయంలో గత మూడు సంవత్సరాలకు పైగా నెల నెల వైద్య శిబిరం, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం, యువతకు కంప్యూటర్ శిక్షణ కేంద్రం వంటి సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలవడం, వారి అభివృద్ధికి దోహదపడటం సంతోషకరమన్నారు. వృద్ధాప్యంలో కన్న తల్లిదండ్రులనే సరిగా పట్టించుకోలేని కొడుకులు ఉన్న ప్రస్తుత సమాజంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం, వారి బాగోగుల కోసం ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలను నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు . వారు నిర్వహించే సేవ కార్యక్రమాలలో తాము కూడా భాగస్వాములు కావడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఎన్జీఆర్ ఫౌండేషన్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, ఏటుకూరి వెంకటరామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, చెరువు నరసింహారావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, కొంగర నారాయణరావు, మాటూరి శేషగిరిరావు, దండా సూర్యనారాయణ, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, మందడపు శ్రీనివాసరావు, ఎస్ కే జమాల్, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, కొత్త సోమశేఖర్, కాశబోయిన శ్రీను, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీష, కోడూరు వెంకటాచారి, కొత్తూరు వెంకటాచారి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మారుతి కొండలరావు, నందిగామ కృష్ణ, ఉపాధ్యక్షులు దేగల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వరరావు, కాల్వకోటేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు శానం వీరబాబు, సామల మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.

# శాతవాహన ఉపకులపతి చేతులమీదుగా రామకృష్ణ విద్యార్థికి ఉత్తమ పరిశోధనపత్రం

**జగిత్యాల మీడియా టుడే- మార్చి 26**

శాతవాహన యూనివర్సిటీ వికసిత్ భారత్-2047 జాతీయ సదస్సులో మొదటి రోజు ఇచ్చిన ప్రజెంటేషన్ లో జగిత్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సుహానా కౌసర్ నీ ఉత్తమ ప్రజెంటేషన్ గా ఎంపిక చేసి అట్టి ఉత్తమ ప్రెసెంటేషన్ అవార్డును శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి చేతుల మీదుగా విద్యార్థికి అందించి ప్రత్యేకంగా అభినందించారు.కామర్స్ ఀ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల పరిధిలోని కామర్స్ విభాగం ఆధ్వర్యంలో “వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో కామర్స్ మరియు మేనేజ్మెంట్ యొక్క మార్పు దోహదం” అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్ హాజరై, దేశ ఆర్థికాభివృద్ధిలో కామర్స్ మరియు మేనేజ్మెంట్ రంగాల ప్రాధాన్యతను వివరించారు. ఇట్టి జాతీయ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులను మరియు ఉత్తమ ప్రజెంటేషన్ అందించిన రామకృష్ణ డిగ్రీ కళాశాల అధ్యాపకులను కూడా మెచ్చుకున్నారు ఇలాంటి ప్రజెంటేషన్ ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికితీస్తూ రాబోయే రోజుల్లో గ్లోబలైజేషన్లో వచ్చే సవాళ్లను ఎదుర్కొని దానికి పరిష్కారం చూపే విధంగా తయారవుతారనిఉత్తమ ప్రజెంటేషన్ అందించిన జగిత్యాల సుహానా కౌసర్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు ఇలాంటి విద్యార్థులతో పాటు పరిశోధకులు మరియు అకాడమిక్ వర్గాలు కీలక పాత్ర పోషించాలన్నారు.



ఇట్టి సదస్సు లో ఉపకులపతి ఆచార్య సోమేష్ కుమార్, రిజిస్టర్ పి సతీష్ కుమార్ ,కామర్స్ విభాగ డీన్ ఏ. రవి గా, సెమినార్ డైరెక్టర్ డాక్టర్ డి.హరికాంత్ పాల్గొన్నారుకీనోట్ స్పీకర్గా భారత కామర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ రవి కుమార్ జాస్తి గారు పాల్గొని, ఆధునిక వ్యాపార ధోరణులు, డిజిటల్ మార్పులు మరియు గ్లోబల్ మార్కెట్ సవాళ్లను అధిగమించడంలో మేనేజ్మెంట్ నైపుణ్యాల అవసరాన్ని వివరించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్ , విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించడానికి ఇటువంటి జాతీయ సదస్సులు డిగ్రీ స్థాయిలో ఉన్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

# చెన్నారావుపేట పీహెచ్‌సీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### వైద్య సేవలు, మందుల లభ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక సమీక్ష.




**వరంగల్ జిల్లా బ్యూరో, మార్చి 26:మీడియా టుడే.**

చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రి పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణపై ఆమె నేరుగా సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. చికిత్సలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రతి రోగికి సమయానికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.అలాగే, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఔషధ నిల్వలను పరిశీలించిన ఆమె, అవసరమైన మందులు ఎప్పటికప్పుడు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. రోగులు మందుల కోసం ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత, సేవల ప్రమాణాలు, రోగుల పట్ల సిబ్బంది వ్యవహారశైలి మెరుగ్గా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా సేవలు అందించాలని, వైద్య రంగంలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని హెచ్చరించారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డాక్టర్ సాంబశివరావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ పురపాలక సంఘం మొదటి బడ్జెట్ సమావేశం



**మిర్యాలగూడ, మార్చి 26 (మీడియా టుడే):**

మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన పురపాలక సంఘం మొదటి బడ్జెట్ సమావేశంలో ముఖ్య అతిధిగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మైసమ్మ తల్లి దేవాలయం దర్శించుకొని అనంతరం సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీ కౌన్సిల్ ఏర్పాటు అయిన తర్వాత



మొదటి బడ్జెట్ సమావేశం కావున కౌన్సిలర్స్ అందరూ పార్టీలకు రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. విమర్శలకు, విబేధాలకి తావులేకుండా సామరస్యంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కమిషనర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మైసమ్మ తల్లి ఆలయం నిర్మాణం

### ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహణ



**మిర్యాలగూడ, మార్చి 26 (మీడియా టుడే)**

మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో మైసమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించి, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. మైసమ్మ తల్లి ఆశీస్సులు పొందుతూ, పట్టణ ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. మైసమ్మ తల్లి కృపతో మిర్యాలగూడ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, వార్డు కౌన్సిలర్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో రీడింగ్ రూమ్ ప్రారంభించిన కలెక్టర్

విద్యార్థుల్లో పఠన అలవాటు పెంపొందించేందుకు
గ్రంథాలయాలు దోహదం చేస్తాయి
పుస్తకాలు జీవితాన్ని మార్చగల శక్తి కలిగినవని
కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు...



**వరంగల్ జిల్లా బ్యూరో మార్చి 26,మీడియా టుడే.**

చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించి, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిత మురళి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో పఠన అలవాటు పెంపొందించేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి కలిగినవని, విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ విషయాలపై పుస్తకాలు చదివి తమ ఆలోచనా శక్తి, జ్ఞానం, వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వ కేంద్రాలు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సృజనాత్మకత పెంపొందించడానికి మార్గదర్శక వేదికలుగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని పఠనానికి కేటాయించి, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రీడింగ్ రూమ్‌ల ద్వారా విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలకు పుస్తకాలు, వార్తాపత్రికలు, పోటీ పరీక్షల మెటీరియల్ అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా కెరీర్ గైడెన్స్, గ్రూప్ డిస్కషన్స్, క్విజ్ పోటీలు నిర్వహించడం ద్వారా వారి ప్రతిభను వెలికితీసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం, చదువు అలవాటు పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్‌లో ఇటువంటి రీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నామని వివరించారు.ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ వివిధ అంశాలపై మాట్లాడారు. విద్య యొక్క ప్రాముఖ్యత, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాల్సిన అవసరాన్ని ప్రశ్నోత్తర రూపంలో విద్యార్థులకు వివరించారు. అన్ని రంగాల్లో ముందంజలో ఉన్న ఉప్పరపల్లి ఉన్నత పాఠశాలను ప్రశంసిస్తూ, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.అదేవిధంగా క్రాఫ్ట్ టీచర్ ఇందిరా ఆధ్వర్యంలో విద్యార్థులు తయారుచేసిన వివిధ వస్తువులు, బొమ్మలను సందర్శించి మెచ్చుకున్నారు. విద్యార్థుల చేత గ్రంథాలయ పుస్తకాలను చదివించి, పఠనంపై ఆసక్తి పెంపొందేలా ప్రోత్సహించారు.రీడింగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు అక్కడ ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగా నాయుడు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి అలివేలు, మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, డీఎంహెచ్‌ఓ డాక్టర్ సాంబశివరావు, తహసీల్దార్ అబిద్ అలీ, మండల అభివృద్ధి అధికారి అయేషా పర్వీన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో చేయలేని పనిని రెండు సంవత్సరాల్లో చేసి చూపించాం

**తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**





**నేలకొండపల్లి మార్చి 26 మీడియా టుడే**

తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండు సంవత్స రాలలో చేసి చూపించామని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు చెప్పారు. గురువారం నేలకొండపల్లి మండల పరిధిలోని కొరట్లగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నేలకొండపల్లి వాసి భక్తరామదాసు భద్రాచలంలో ఎన్నో కష్టాలు పడిరామాలయం నిర్మించారని.గత ప్రభుత్వం భద్రాచలం ఆలయాన్ని పట్టించుకోలేదని. తెలంగాణముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా మంత్రులు,ప్రజల కోరిక మేరకు విడతల వారీగా దాదాపు560 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నరన్నారని నాగేశ్వరరావు చెప్పారు.కేటీఆర్, కవిత లాంటి వాళ్లు ఖమ్మం జిల్లాకు వచ్చి అవాకులు చెవాకులు పేలుతున్నారని ఆయన మండిపడ్డారు.గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉండి వారు చేయని పనులుముగ్గురు మంత్రులుచేసిచ ూపిస్తున్నరన్నారుని. జాతీయరహదారులు ,సాగునీటిపాజెక్టులు,విద్యార, వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకుపోతున్నరని ఆయన చెప్పారు.పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పాలనలో ఒక్క రెషన్ కార్డు ఇవ్వలేదని. ఇందిరమ్మ ప్రభుత్వం లో పేదలకు రేషన్ కార్డులు ఇచ్చి సన్నబియ్యం ఇస్తున్నామని ఆయన వెల్లడించారు.రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని సన్న ధాన్యానికి క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని ఆయన చెప్పారు. బి ఆర్ ఎస్ పార్టీ పది సంవత్సరాల్లో చేయలేని పనులు కాంగ్రెస్ చేస్తుంటే చూసి ఆ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలుసర్పంచ్,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించారని ఆయన గుర్తు చేశారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉంటారని ఆయన స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్,మాజీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మామిడి వెంకన్న.నేలకొండపల్లి ఏఎంసీ చైర్మన్ సీతారాములు, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజిని. కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు,నెల్లూరి భద్రయ్య ,నేలకొండపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, కొత్తపల్లిసుబ్బయ్య.రాయగూడెం ,రామచంద్రాపురం సర్పంచ్లు బోయిన వేణు,దుడ్డేల పవన్,కాంగ్రెస్ నాయకులు నంబూరి రామారావు, కొత్తపల్లి సుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లపై సంయుక్త తనిఖీలు

**కమర్షియల్ వినియోగంలో ఉన్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**



**వరంగల్ జిల్లా బ్యూరో మార్చి 26, మీడియా టుడే.**

నర్సంపేట పట్టణంలో పోలీస్ శాఖ మరియు సివిల్ సప్లైస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హోటళ్లు, రెస్టారెంట్లు, బార్ అండ్ రెస్టారెంట్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో గృహ అవసరాల కోసం మాత్రమే వినియోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించి, సంబంధిత సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా నర్సంపేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇళ్లలో ఉపయోగించాల్సిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఇటువంటి నిబంధనల ఉల్లంఘనపై సంబంధిత వ్యక్తులు, వ్యాపార సంస్థలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజా భద్రత, గ్యాస్ వినియోగ నియంత్రణ, ప్రభుత్వ నిబంధనల అమలులో భాగంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.ఈ సంయుక్త తనిఖీల్లో నర్సంపేట ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐలు రవి కుమార్, అరుణ్, సివిల్ సప్లైస్ డీటీ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# పాఖాల్ ప్రకృతి ఒడిలో గ్రూప్-1 శిక్షణార్థుల ఫీల్డ్ ట్రిప్

**అటవీ సంరక్షణ, జీవ వైవిధ్యం, ఎకో టూరిజంపై ప్రత్యక్ష అవగాహన**

**ట్రెక్కింగ్, బర్డ్ వాచింగ్, బోటింగ్, నైట్ క్యాంపింగ్‌తో విశేష అనుభవం**






**వరంగల్ జిల్లా బ్యూరో మార్చి 26, మీడియా టుడే,**

ఖానాపూర్ మండలం వ్యాప్తంగా ప్రకృతి సోయగాలు, అటవీ సంపద, జీవ వైవిధ్యం, ఎకో టూరిజం ప్రాధాన్యాన్ని ప్రత్యక్షంగా అవగాహన చేసుకునే ఉద్దేశంతో గ్రూప్–1 శిక్షణార్థులు పాఖాల్ బయోడైవర్సిటీ పార్క్ మరియు పాఖాల్ వన్యప్రాణి అభయారణ్యాన్ని సందర్శించారు. శిక్షణలో భాగంగా నిర్వహించిన ఈ ఫీల్డ్ ట్రిప్ శిక్షణార్థులకు ప్రకృతి, అడవులు, పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించింది.పర్యటన సందర్భంగా శిక్షణార్థులకు అటవీ సంపద పరిరక్షణ, అడవుల ప్రాధాన్యం, ప్రకృతి వనరుల సమతుల వినియోగం, జీవ వైవిధ్య సంరక్షణ వంటి అంశాలపై అధికారులు వివరణాత్మకంగా తెలియజేశారు. అడవులు కేవలం చెట్ల సమాహారం మాత్రమే కాకుండా, పర్యావరణ సమతుల్యతకు, వర్షపాతం చక్రానికి, వన్యప్రాణుల సంరక్షణకు, భవిష్యత్ తరాలకు ప్రకృతి సంపదను అందించేందుకు కీలకమని వివరించారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్, ఐఎఫ్ఎస్, మహబూబాబాద్ జిల్లా అటవీ అధికారి విశాల్ బత్తుల, ఐఎఫ్ఎస్ శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వారు అటవీ సంరక్షణతో పాటు, రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న ఎకో టూరిజం కార్యకలాపాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రకృతి అందాలను పరిరక్షిస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించవచ్చని తెలిపారు.అనంతరం శిక్షణార్థులు సహజ అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ నిర్వహించి, అక్కడి సహజ వాతావరణాన్ని ఆస్వాదించారు. అడవుల్లో కనిపించే పక్షులు, వృక్ష సంపద, సహజ జీవవైవిధ్యాన్ని పరిశీలిస్తూ బర్డ్ వాచింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పాఖాల్ పరిసర ప్రాంతాల్లో బోటింగ్ చేసి ప్రకృతి సోయగాలను ఆస్వాదించారు.ఈ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది నైట్ క్యాంపింగ్. పాఖాల్ బయోడైవర్సిటీ పార్క్‌లో రాత్రి బస చేస్తూ శిక్షణార్థులు ప్రకృతి మధ్య గడిపిన సమయం వారికి ప్రత్యేక అనుభూతిని కలిగించింది. అడవుల ప్రశాంతత, సహజ వాతావరణం, జీవ వైవిధ్యం మధ్య గడిపిన ఈ అనుభవం వారికి శిక్షణలో భాగంగా ఒక ప్రత్యక్ష పాఠంలా నిలిచింది.ఈ ఫీల్డ్ ట్రిప్ ద్వారా శిక్షణార్థులు ప్రకృతి పరిరక్షణ, అటవీ పాలన, పర్యావరణ బాధ్యత, జీవ వైవిధ్య విలువ వంటి అంశాలను మరింత సమగ్రంగా అర్థం చేసుకునే అవకాశం లభించింది. భవిష్యత్తులో ప్రజాప్రతినిధులు, పరిపాలనా అధికారులు, విధాన నిర్ణేతలుగా వ్యవహరించాల్సిన వారు ప్రకృతి సంరక్షణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ అటవీ శాఖ మరియు టీజీఎఫ్‌డీసీ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా పాఖాల్ ప్రాంతం ప్రకృతి వైవిధ్యం, అటవీ వనరులు, పర్యాటక అవకాశాలు శిక్షణార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కరపత్రం విడుదల బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

**పల్లగొర్ల మోదీరాందేవ్**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే మార్చ్ 26**

చౌటుప్పల్ ఓబీసీ సమస్యల పైన మార్చి 30,31న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చౌటుప్పల్ బస్టాండ్ వద్ద ఉన్న సాకలి ఐలమ్మ విగ్రహం వద్ద కరపత్రం విడుదల చేసి అభివాదం చేశారు ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు,బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ అన్న ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ ఎస్టీ బిసి జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జన గణనలో కుల గణన చేయాలని,దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని, దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని, బీసీలంటేనే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నారు ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ట లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు,రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా తుంగలోకి తొక్కింది బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది రాష్ట్ర ప్రభుత్వం మొన్న పెట్టిన బడ్జెట్లో 62% శాతం ఉన్న బీసీలకు 3 శాతం నిధులు కేటాయించడం దుర్మార్గం గత బడ్జెట్లో పదివేల కోట్ల నిధులు కేటాయిస్తే ఖర్చు చేసింది కేవలం 1800 కోట్లు బీసీల అంటే ఈ ప్రభుత్వానికి దున్నపోతు మీద వర్షం కురిసినట్లు ఉంది,బీసీల సత్తా ఐక్యతను రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వం చూస్తాదని హెచ్చరించారు కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేయాలి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమాష్టలకు సొంత భవనాలు నిర్మించాలని మెస్చార్జులు 3,000లకు పెంచాలని,రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి తీరా ఎలక్షన్ల టైం లో బీసీ బిల్లుకు గోవింద కొట్టింది రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పార్లమెంటులో ప్రవేట్ బీసీ బిల్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చదువుకుందాం అంటే స్కాలర్షిప్ లు ఇవ్వదు రాజకీయంగా వద్దామంటే రిజర్వేషన్లు ఇవ్వదు ఎంతసేపటికి కమిషన్ వచ్చే దానికి మూటల అప్పజెప్పే పథకాలకు మాత్రమే ఈ రాష్ట్ర ప్రభుత్వం మొగ్గు చూపుతుంది బీసీలకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో ఒక మిలిటెంట్ శక్తిగా ఏర్పడి ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజిక వేత ఉద్యమకారుడు బెల్లి చంద్రశేఖర్, బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకల శ్రీనివాస్ ,దాసరి లవ్లేష్, దాసరి శ్రీనివాస్, గోగు లింగం, బెల్లి మధుకర్,మహేష్, నరారి మల్లేష్, వీరయ్య, సైదుల్ గౌడ్, విగ్నేష్,సత్తయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల28న జరిగేచలో హైదరాబాద్

**కార్యక్రమాన్నిజయప్రదం చేయండి**

**సిఐటియు మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు**



**నేలకొండపల్లి మార్చ్ 26 మీడియా టుడే**

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారాంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండలంలోని చెరువుమాదారం పిహెచ్సి సెంటర్ నందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ కు 28న హైదరాబాద్ వెళ్లేందుకు ఆశ వర్కర్లకు అనుమతి ఇవ్వాలని, సమస్యలతో కూడిన మెమోరాండం అందించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ఆశా వర్కర్లకు అందించాల్సిన వేతనాలు, పారితోషికాలు నెలల తరబడి పెండింగ్ లో ఉన్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతన చట్టం ప్రకారం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత చెల్లించాలని, 50 లక్షల రూపాయల ప్రమాదభీమా చెల్లించాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు జి జ్యోతి, హసీనా, ప్రభావతి, పాపమ్మ, నాగమణి, జ్యోతి, సుశీల, ప్రియదర్శిని, విజయ, కవిత, స్వప్న, శ్రావణి, త్రివేణి, పాపమ్మ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**66 మందికి కంటి పరీక్షలు.. 27 మంది శస్త్రచికిత్సలకు ఎంపిక**

**పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం: సర్పంచ్ దాసరి రమేష్**



**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 26,మీడియా టుడే.**

ఖానాపూర్ మండల కేంద్రంలోని సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు మంచి స్పందన ఇచ్చారు అని తెలిపారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు కంటి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి, సమస్యలను గుర్తించి తగిన సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా మధ్యతరగతి, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం చాలా అవసరమని అన్నారు. అలాంటి వారికి ఉచిత కంటి పరీక్షలు, చికిత్సలు, అవసరమైతే శస్త్రచికిత్సల సౌకర్యం కల్పించడం ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారు గ్రామాల్లో చాలామంది ఉన్నప్పటికీ, సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శంకర కంటి ఆసుపత్రి వంటి సంస్థలు గ్రామస్థాయికి వచ్చి సేవలు అందించడం అభినందనీయమని చెప్పారు. ఈ శిబిరంలో మొత్తం 66 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 27 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు వైద్యులు తెలిపారు. ఎంపికైన వారికి ఆసుపత్రి తరఫున ప్రయాణ సౌకర్యం, భోజన వసతి కల్పించి, అవసరమైన శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇది ముఖ్యంగా పేద, అట్టడుగు వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ కావాలన్న ఉద్దేశంతో, ఇప్పటి నుంచి ప్రతి నెలలో ఒకసారి ఖానాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరానికి హాజరైన పలువురు గ్రామస్తులు, కంటి పరీక్షలతో పాటు శస్త్రచికిత్సల వరకు ఉచితంగా సౌకర్యాలు కల్పించడం పట్ల శంకర కంటి ఆసుపత్రి, గ్రామపంచాయతీ, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుప్రజ, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకట ప్రసాద్ రావు, మహమ్మద్ అజహర్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ పరుచూరి సుబ్బారావు, నాయకులు మచ్చిక అశోక్, మర్రి రామస్వామి, గంగాపురం రమేష్, భూక్య నవీన్, జటంగి మహేష్, బిక్షం, పోషాలు, శంకర కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రగతి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

**వలిగొండ మార్చి 26 మీడియా టుడే**



మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలందర్ రెడ్డి ప్రత్యేక అధికారి దుర్గ లు కలిసి కేజీబీవీ హాస్టల్‌ను సందర్శించి సిబ్బంది హాజరు నమోదు పుస్తకం, స్టాక్ రిజిస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించారు అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం గురించి తెలుసుకుని విధ్యార్థినులతో కూర్చొని భోజనం చేసి ఆహారం రుచిగా ఉందని తెలిపారు. అందుబాటులో ఉన్న సరుకుల నాణ్యత మరియు పరిమాణాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ఫుడ్ కమిటీ సభ్యులతో కూడా సమావేశమై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. విద్యుత్ సమస్య కారణంగా నీటి సరఫరాలో ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ మరియు లేఖ ద్వారా తెలియజేసి,వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

## చెరువు తండ గ్రామంలో సిసి రోడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**( సూర్యాపేట జిల్లా)//**
**హుజూర్నగర్ : మీడియా టుడే మార్చి 26:**



సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం చెరువు తండా గ్రామంలో గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన 15 లక్షల రూపాయలతో సిసి రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు గురువారం రోజున శంకుస్థాపన చేశారు. ఇట్టి శంకుస్థాపన కార్యక్రమంలోసర్పంచ్ బానోత్ లక్ష్మీ సైదా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ సుబ్బారావు, మాజీ వైస్ ఎంపీపీ భూక్య గోపాల్, మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్,, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాశిబుగ్గ అర్బన్ పీహెచ్‌సీలో ప్రత్యేక వైద్య శిబిరం

**131 మందికి వైద్య సేవలు.. 26 మందికి రక్త పరీక్షలు**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ**



**వరంగల్ జిల్లా బ్యూరో మార్చి 26, మీడియా టుడే.**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేందర్ ప్రారంభించారు. డాక్టర్ వడ్డీ రాజు కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ కొమురయ్య మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో పిల్లల వైద్యం, స్త్రీల ఆరోగ్యం, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, నేత్ర వైద్యం, దంత వైద్యం విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ శిబిరం ద్వారా ప్రజలు తమ ఆరోగ్య సమస్యలకు సంబంధించి పరీక్షలు, చికిత్సలు పొందవచ్చని, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 131 మందికి వైద్య పరీక్షలు, చికిత్సలు అందించగా, 26 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు, మాతా–శిశు సంరక్షణ, ఇమ్యూనైజేషన్ తదితర సేవలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రమ్య, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ ప్రశాంతి, నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ ఐశ్వర్య, జనరల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ సాయి నందిని, దంత వైద్య నిపుణురాలు డాక్టర్ స్వాతి, ఆర్థోపెడిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ సింధు మనోజ్ఞతో పాటు ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వరవర రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం కరపత్ర ఆవిష్కరణ



**కోదాడ,మార్చి 26 (మీడియా టుడే)–:**

మండల పరిధిలోని గణప వరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వరవర రంగనాయక స్వామి కళ్యాణ మహోత్స వానికి సంబంధించిన పోస్టర్ ని గురువారం దేవాలయం చైర్మన్ ఇర్ల వరహాల్ రెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాలయ చైర్మన్, ధర్మకర్తలు, గ్రామ పెద్దల సమక్షంలో పోస్టర్ ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 450 సంవత్సరాల చరిత్ర గల వరవర రంగనాయక స్వామి దేవాలయం సౌత్ ఇండియాలోనే అతిపెద్ద దేవాలయం అని అన్నారు. ఈ దేవాలయానికి ముఖద్వారాన్ని ఏర్పాటు చేయడానికి 10 వ తరగతి బ్యాచ్ వాళ్ళము 14 లక్షలు కలెక్ట్ చేసి ఈ ముఖద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నామని వారు అన్నారు. దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని అన్నారు. శ్రీ వరవర రంగనాయక స్వామి దేవాలయ కళ్యాణ మహోత్సవం రోజువారి జరిగే కార్యక్రమాలు ది.29-03-2026-నుండి 04-04-2026 వరకు దేవాలయ కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కంపసాటి ఐతమ్ రాజ్, పిడమర్తి తిరపమ్మ, శెట్టి అప్పారావు, రాపోలు పెద్ద వీరయ్య, బాలేబోయిన వెంకటేశ్వర్లు, ఆత్కూరి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు బల్గూరి దుర్గయ్య, సానికొమ్మి తరుణ్ కుమార్ రెడ్డి, బండి చినకోటయ్య, కాసాని శ్రీను, గడ్డం రామిరెడ్డి, ఇర్ల శ్రీనివాసరెడ్డి, జంగం శ్రీను, కొండ ధనమూర్తి, వెంకట్రావు, ఆలయ అర్చకులు. తదితరులు పాల్గొన్నారు.

# భలే భద్రగిరి మార్ట్

**- గిరిజన ఉత్పత్తుల మార్కెట్ - అటవీ వస్తువులు లభ్యం.**

**- గ్రామీణ జీవనోపాధికి సాధికారత.**

**- ఐటీడీఏ పీవో రాహుల్ మరో నూతన ఆవిష్కరణ.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి26(మీడియా టుడే):**

భద్రాచలంలో గిరిజన మ్యూజియం హాట్ టాపిక్. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు సజీవ సాక్ష్యం. ఇక ఇప్పుడు గిరిజన ఉత్పత్తులకు భద్రాచలం మార్కెట్ కానుంది. అదే భద్రగిరి మార్ట్. "నూతన ఆవిష్కరణల ఆఫీసర్" గా పేరొందిన భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ మరో అద్భుత సృష్టి భద్రగిరి మార్ట్. గ్రామీణ జీవనోపాధికి సాధికారత కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఈ మార్ట్ నెలకొల్ప బడింది. గిరిజన స్వయం సహాయక బృందాల ఉత్పత్తులను ప్రోత్సహించటం, మార్కెటింగ్ చేయటం ఈ గిరి మార్ట్ ఏర్పాటు ప్రధాన ఉద్దేశం. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...

**భద్రాచలంలో గిరి మార్ట్**

భద్రాచలం పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో భద్రగిరి గిరిమార్ట్ ను ఏర్పాటు చేశారు. గతంలో గిరిజన బజారుగా ఉన్న భవనాన్ని అందచందంగా తీర్చిదిద్దారు. ఇందుకోసం ఐటీడీఏ నిధులను వెచ్చించింది. పట్టణాలకు మాత్రమే పరిమితమైన వివిధ రకాల మార్ట్ లు భద్రాచలంలో కూడా అందుబాటులోకి తీసుకురావాలని ఐటిడిఏ పిఓ బి. రాహుల్ ఐఏఎస్ భావించారు. నూతన వ్యవస్థల సృష్టికర్తగా పేరుందిన రాహుల్ ఐఏఎస్ భద్రగిరి మార్ట్ కు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ఐటీడీఏ అధికారుల,ఉద్యోగుల సేవలను వినియోగించారు. గిరిజన మార్ట్ లో సకల సౌకర్యాలు కల్పించారు. అద్భుతంగా భవనాన్ని తీర్చిదిద్దారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ భద్రగిరి మార్ట్ స్థానికులకు ఎంతగానో ఉపకరించనుంది

**గిరిజన ఉత్పత్తుల మార్కెట్..**

భద్రాచలంలో భద్రగిరి మార్ట్ ఏర్పాటు అద్భుతమనే చెప్పాలి. అడవిలో దొరికేటువంటి ప్రయోజనకరమైన ఎన్నో రకాల అవసర వస్తువులు ఇక్కడ లభ్యం కానున్నాయి. గిరిజన ఉత్పత్తులు, స్వయం సహాయక బృందాల ఉత్పత్తులు, సాధారణ వస్తువులు, వెదురు వస్తువులు, అటవీ తేనే, అడవి పసుపు, పచ్చళ్ళు,స్నాక్స్, హస్తకళలు, హెర్బల్ సబ్బులు, కిరాణా వస్తువులు, చిరుధాన్యాలు, వ్యక్తిగత సంరక్షణ వస్తువులు ఇలా అనేక ప్రజా ఉపయోగకర వస్తువులు ఇక్కడ లభించనున్నాయి. ఈ వస్తువులకు సరసమైన ధరలను కేటాయించి వీటిని విక్రయించేలాగా చర్యలు చేపట్టారు. శ్రీరామనవమి రోజు నుంచి భద్రగిరి మార్ట్ స్థానికులకు అందుబాటులోకి రానుంది.

**రాహుల్ మరో నూతన ఆవిష్కరణ ఇది ...**

భద్రాచలంలో ఐటీడీఏ పీవో రాహుల్ అధికారం చేపట్టినప్పటి నుంచి గిరిజన అభివృద్ధికి తన వంతు కృషి చేస్తూ వస్తున్నారు. భద్రాచలంలో గిరిజన మ్యూజియం ఏర్పాటు ద్వారా గిరిజన సంస్కృతిని సజీవంగా కాపాడగలిగారు. ట్రైబల్ మ్యూజియం ఒక పిక్నిక్ స్పాట్ గా మారింది. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో యాత్రికులు ట్రైబల్ మ్యూజియాన్ని దర్శిస్తున్నారు. ఇది ఐటీడీఏకు ఎంతగానో గుర్తింపు తెచ్చింది. గిరిజనుల తమ ఇలవేల్పుల చరితను వెలికి తీసేందుకు రాహుల్ ప్రత్యేక బృందాలతో గిరిజనుల చరితను తెలిపే పుస్తకాలను వెలుగులోకి తీసుకొస్తున్నారు. తెలుగు భాష ఉన్నతికి ఆయన చేసిన కృషి అంతా ఇంతా కాదు. ఉద్దీపకం పుస్తకం ద్వారా గిరిజన బిడ్డల ఆంగ్ల విద్య ప్రోత్సాహానికి విశేషమైన కృషి చేశారు. ఇలా విద్యారంగానికి పెద్దపీట వేస్తూనే...మరోవైపు గిరిజనుల వ్యవసాయ ప్రగతికి కూడా చర్యలు చేపట్టారు. అంతేకాకుండా వారు పండించిన పంటలకు, అడవుల్లో దొరికే ఉత్పత్తులకు మార్కెట్ ప్రోత్సాహాన్ని అందించాలనే ఉద్దేశంతో భద్రగిరి మార్టును ఏర్పాటు చేసి మరో నూతన ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకాన్ని సక్సెస్ చేయడం కోసం పిఓ రాహుల్ అహర్నిశల కష్టపడ్డారు. ఈ మార్ట్ ద్వారా ఎంతోమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశం కలగనుంది. భద్రాచలానికి వన్నె తెచ్చే విధంగా అనేక నూతన ప్రయత్నాలకు, సక్సెస్ కు వారధిగా నిలుస్తున్న ఐటీడీఏ పిఓ రాహుల్ ఐఏఎస్ ను తప్పకుండా అభినందించాల్సిందే.

# ఎంఎంటీఎస్ సర్వీసులపై శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు



హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలని ముఖ్యమంత్రి శ్రీ @revanth_anumula గారు చెప్పారు. కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమం తప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులను నడపాలని ఆదేశించారు. చవీమీూ సర్వీసులపై శాసనమండలి హాల్‌లో ముఖ్యమంత్రి గారు సమీక్ష నిర్వహించారు. ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై ముఖ్యమంత్రి గారు ఆరా తీశారు. ప్రధానంగా ఎంఎంటీఎస్ స్టేషన్ల వద్దకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు అవకాశం లేకపోవడం, స్టేషన్లు లోపలికి ఉండటంతో అక్కడకు రాకపోకలు సాగించేందుకు వీలుగా మినీ బస్సులు నడిపే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఎంఎంటీఎస్ స్టేషన్లలో ప్రయాణికులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే ప్రయాణికులు ఎంఎంటీఎస్ వైపు మొగ్గు చూపుతారని తెలిపారు. స్వీయ ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెంపుతో పాటు ప్రయాణికుల సంఖ్య పెంపు,వసతులు మెరుగుపరచడానికి ఉన్న అవకాశాలపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. సమీక్షలో రవాణా శాఖ మంత్రి @Ponnam_INC గారు, @TelanganaCS కె.రామకృష్ణారావు గారితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, దక్షిణ మధ్య రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎస్ బిఐ.టి ఆరోహన్ 2026 వేడుకలు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : స్థానిక ఎస్. బి.ఐ. టి కళాశాల వార్షికోత్సవ వేడుకలు ఆరోహన్ 2026 గోడ పత్రిక ఆవిష్కరణతో ప్రారంభమైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురువారం విద్యార్థులు అధ్యాపకుల ఆటపాటలతో లాంఛనంగా వేడుకలు ఆరంభించినట్లు తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే అనవాయితీకి కొనసాగింపుగా ఈ సంవత్సరం కూడా ప్రాజెక్ట్ ఎక్స్ పో, టెక్నికల్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించబోతున్నట్లు కృష్ణ తెలిపారు. టెక్నికల్ ఫెస్ట్ విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలు మరియు భవిష్యత్తును మెరుగుపరచే ఒక మంచి వేదిక అని కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా: జి. ధాత్రి తెలిపారు .విద్యార్థులలోని శారీరిక మానసిక వికాసానికి, సృజనా త్మకతను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు సైతం ఉత్సాహంగా ఆట పాటలలో పాల్గొని కార్యక్రమానికి శోభను చేకూర్చినట్లు కళాశాల వైస్ చైర్మన్ కే.శ్రీచైతన్య తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా: జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 3,4 తారీఖులలో ఆరోహన్ 2026 నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. 3వ తారీఖున ప్రాజెక్ట్ ఎక్స్ పో తో పాటు టెక్నికల్ ఈవెంట్స్ నివరహించి 4వ తారీఖున సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి విభాగం నుండి వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాస్ రావు, డా:ఏ. వి.వి.శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## లో వోల్టేజ్ నిర్మూలనకై కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**కోదాడ, మార్చి 26 (మీడియా టుడే)–:**



మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో లో వోల్టేజ్ తో ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి సర్పంచ్ పాలకి సురేష్ తెలపగా వెంటనే స్పందించి 100 కెవి ట్రాన్స్ఫార్మర్ ను సంబంధిత అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ని సాంక్షన్ చేయటం జరిగిందని అన్నారు. ఆ ట్రాన్స్ఫార్మర్ ని ఈరోజు అనగా గురువారం ద్వారకుంట గ్రామంలో బిగించడం జరిగినది. గ్రామ ప్రజల తరపున ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ పాలకి సురేష్. ఇట్టి కార్యక్రమంలో లైన్మెన్ శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ లైన్మెన్ వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్ శీలం నాగమణి, కోటేశ్వరరావు, ముట్టేని వెంకన్న, సుబ్బారావు, బజారు, గాదె వెంకన్న, గోపి, వంశీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, శాంతి, సహనం, విశ్వాసం వంటి విలువలు ఆదర్శమన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొని ప్రతి ఒక్కరూ శాంతియుతంగా జీవించాలని ఆకాంక్షించారు. యువత శ్రీరాముడి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని తెలిపారు. సీతారామచంద్రుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ఈ పర్వదినం అందరికీ శుభ ఫలితాలను అందించాలని నామ ఆకాంక్షించారు.

# గొడుగుల పంపిణీ

**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 26)**



లయన్స్ జిఎంటి కోఆర్డినేటర్ గుడిపూరి వెంకటేశ్వరావు సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో రోడ్డువెంట చెప్పులు కుట్టు కుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న పాదరక్షల మరమ్మతుల కార్మికులు మీసాల నాగయ్య కు డిస్ట్రిక్ట్ జిఎంటి కోఆర్డినేటర్ ఎంజేఎఫ్ లయన్ గుడిపూరి వెంకటేశ్వరావు గారి సౌజన్యం తో గొడుగు పంపిణీ చేశారు వేసవికాలం ఎండలు పెరుగుతున్న సమయంలో వీధి కార్మికునికి గుడిపూరి వెంకటేశ్వరావు సొంతఖర్చులతో గొడుగులను పంపిణీచేయడం వల్ల హర్షంవ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ,మాజీ అధ్యక్షులు జిలకర రామస్వామిసభ్యులుజిచావయ్య ,త్రిపురం సుధాకరరెడ్డి,గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య ,చిక్కుల మట్టయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ఆశలను ఏఎన్ఎంగాగుర్తించాలి

**తమ డిమాండ్ల సాధన లో భాగంగా నేలకొండపల్లిలో బిక్షాటన చేసిన ఆశాలు**

**ఆశా వర్కర్ల సంఘం ఖమ్మంజిల్లా అధ్యక్షురాలు దాసరి శైలజ.**



**నేలకొండపల్లి మార్చ్ 26 మీడియా టుడే**

తమ డిమాండ్ల సాధన కోసం చేస్తున్న నిరసనలుగురువారానికి 14 వరోజు చేరుకున్నాయి. అర్హత కలిగిన ఆశలను ఏఎన్ఎంలుగా గుర్తించాలని ఖమ్మం జిల్లా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు దాసరి శైలజ డిమాండ్ చేశారు. నేలకొండపల్లిలో తమ డిమాండ్ల సాధనలో భాగంగా భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా దాసరి శైలజ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశాలకు నెలకు18000 వేతనం ఇవ్వాలని ఆమె కోరారు ఆశాలకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని.గతంలో ఇచ్చినవిధంగా ప్రతీ నెల1వ తారీఖున శాలరీ ఇవ్వాలని. చనిపోయిన ఆశా కు 50,000 రూపాయలు అంత్యక్రియలు కు ఇవ్వాలని.ఆరోగ్య భీమా 50 లక్షల రూపాయలు ప్రకటించాలని శైలజ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆశాల సంఘం నాయకులు.మహేశ్వరీ. కళావతి. చిన్న వెంకమ్మ. దుంపల సైలజ. దుంపల నాగమణి. దుంపల అన్నపూర్ణ. ఊటుకూరి విజయలక్ష్మి. మంజుల. అన్నపూర్ణ.. పార్వతి. లీలా. జ్యోతి .తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ తెలుగుదేశంలో చేరికలు

**( సూర్యాపేట జిల్లా)// హుజూర్నగర్ : మీడియా టుడే మార్చి 26:**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండవ వెంకటేశ్వర్లు గౌడ్ హుజూర్ నగర్ పట్టణంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం పార్టీలో చేరిన జాల వెంకన్న యాదవ్ , పోల గాని శ్వేత , ఐల ఆదిలక్ష్మి , ఎస్కే జాఫర్ బి లకు తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా అభ్యున్నతికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమే నన్నారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేయడం , మహిళలకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం, ఆర్టీసీ బస్సుల్లో మొట్టమొదటిసారిగా కండక్టర్ల నియామకం చేపట్టిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ కార్యదర్శి జక్కుల కిరణ్ యాదవ్ , మహిళా నాయకురాలు కాసాని రేణుక గౌడ్ , సీనియర్ పార్టీ నాయకులు ఎం వెంకటపతి రాజు, బీసీ సంఘం నాయకులు పిల్లుట్లలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి పండుగ సందర్భంగా షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి సమావేశం ఏర్పాటు

**మీడియా టుడే షాద్ నగర్ మార్చి 26**



శ్రీరామ నవమి పండుగను దృష్టిలో ఉంచుకుని ఈరోజు షాద్ నగర్ పోలీస్ స్టేషన్‌లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శాంతి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ాాజూ గారు అధ్యక్షత వహించారు. షాద్ నగర్ పట్టణం మరియు పరిసర ప్రాంతాలకు చెందిన వివిధ మతాల ప్రతినిధులు, మత గురువులు, సామాజిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు గౌరవనీయ పౌరులు పాల్గొ న్నారు.ఈ సందర్భంగా మత పెద్దలు మరియు స్థానిక నాయకులు రామ నవమి పండుగను పరస్పర అవగాహనతో, ఐక్యతతో మరియు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి, సౌహార్ద్రతలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని వారు అభిప్రాయ పడ్డారు.ాాజూ గారు మాట్లాడుతూ పండుగ సమయంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రలను (రాష్ట్రశీఎష్టు ఁఫేతీు) ప్రశాంతంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించారు. ఎవరైనా కావాలని శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేసినా లేదా మతభావాలను దెబ్బతీసే చర్యలకు పాల్పడినా, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశాన్ని షాద్ నగర్ పోలీస్ స్టేషన్ ాాూ గారు సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, మత పెద్దలు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు .పండుగల సందర్భంగా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, స్నేహభావంతో, ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఆరైవ్ అలైవ్ ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం

**లైసెన్స్ లేకుండా డ్రైవింగ్, నిర్లక్ష్యం - ప్రాణాలకు ముప్పు**

**సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్**



**మహబూబ్ నగర్ మీడియా టుడే ప్రతినిధి:**

రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుమల హిల్స్ ప్రాంతంలో గల రిషి జూనియర్ కళాశాలలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, త్రిబుల్ రైడింగ్ నివారణ, ఓవర్ స్పీడ్ తగ్గించడం, రాష్ డ్రైవింగ్ చేయకపోవడం, ఆపోజిట్ డైరెక్షన్‌లో ప్రయాణం చేయకూడదని సూచించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు.అలాగే డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించి, ఇతరుల తప్పిదాలను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఇటీవల మహబూబ్‌నగర్ టౌన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదాల వల్ల జరిగిన అనర్థాలను విద్యార్థులకు చూపించారు. నిర్లక్ష్య డ్రైవింగ్ వల్ల కలిగే తీవ్ర పరిణామాలను వివరించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం వల్ల కేవలం మనకే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదం కలుగుతుందని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, తల్లిద ండ్రులు కూడా శిక్షకు గురయ్యే అవ కాశం ఉన్నదని స్పష్టం చేశారు.అదే విధంగా సోషల్ మీడియా వినియోగంపై కూడా విద్యార్థులకు సూచనలు చేస్తూ, గుర్తు తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయ కూడదని, వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంపకూడదని హెచ్చరి ంచారు. ముఖ్యంగా అమ్మాయిలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి చర్యలు సైబర్ నేరాలకు దారి తీసే అవకాశం ఉన్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాబృందం ద్వారా రోడ్డు భద్రతపై సందేశాత్మక ప్రదర్శనలు నిర్వహించగా, సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, రూరల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ఐటి కోర్ టీం ఎస్సై రవి, రిషి విద్యాలయ డైరెక్టర్ వెంకయ్య, కళాశాల ఛైర్పర్సన్ శ్రీమతి చంద్రకళా, కళాశాల డీన్ భూపాల్ రెడ్డి, కళాబృందం సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త మోసానికి తెర లేపిన రేవంత్ రెడ్డి



**కోదాడ, మార్చి 26 (మీడియా టుడే)–:**

రైతు భరోసా పథకాన్ని మమ అనిపించే దురుద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తరకం మోసానికి తెర లేపాడని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు ఆరోపించారు. గతంలో ఒకేసారి రైతులందరికీ, కొన్నిసార్లు మొదట ఒక ఎకరంలోపు రైతులకు, రెండోసారి రెండు ఎకరాలలోపు రైతులకు చొప్పున మొత్తం మీద రైతులందరికీ రైతు బందు ఇచ్చారని గుర్తు చేసారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ముఖ్యంగా రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ అమలులోకి వచ్చేసరికి చెప్పేదొకటి, చేసేదొకటిగా ఉంటున్నదని విమర్శించారు. గతానుభవాన్ని బట్టి రైతు భరోసా పథకాన్ని కూడా ఒక్కో ఎకరానికి ఆరు వేల రూపాయల చొప్పున కాకుండా ఒక్కో రైతుకి ఆరు వేల రూపాయలతో సరి పుచ్చి పైగా గతంలోలా అందరికీ ఇచ్చాను అంటూ రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి, దబాయించే ప్రమాదం లేకపోలేదని అనుమానం వ్యక్తం చేసారు. పిల్లి కండ్లు మూసుకొని పాలు త్రాగుతూ నన్నెవ్వరూ చూడట్లేదు అనుకొనే రీతిలో ముఖ్యమంత్రి భావిస్తూ రైతులకు అన్యాయం చేస్తే భవిష్యత్తులో అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కనుక నిజాయితీగా ఎకరానికి ఆరు వేల రూపాయల చొప్పున రైతులందరికీ సాగు చేస్తున్న భూమి మొత్తానికి రైతు భరోసా అందజేసి మాట నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## నాడు యూరియా కోసం నేడు గ్యాస్ కోసం పడికాపులు



**నడిగూడెం, మార్చి 26,:(మీడియా టుడే)-:** గతంలో యూరియా కోసం సోసైటీ కార్యాలయం వద్ద ఎదురుచూసిన అన్నదాతల తరహాలోనే, ఇప్పుడు గ్యాస్ వినియోగదారులు గోడౌన్ల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గ్యాస్ బుక్ చేసి 10 రోజులు గడుస్తున్నా ఓటీపీ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ కొరత కారణంగా గంటల తరబడి లైన్ లో వేచి చూడాల్సి వస్తోందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి గ్యాస్ సరఫరాను క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు.

## నర్సక్కపేట ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రతి నెల పది కిలోల బియ్యం పంపిణీ చేస్తాను

### సర్పంచ్ బెంద్రం శంకరమ్మ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 26 :** ఇల్లంతకుంట మండల నర్సక్కపేట గ్రామంలో పేదలకు ఉచితంగా ప్రతి ఒక్కరికి ప్రతి నెల 10 కేజీల బియ్యం అందజేస్తున్న బెంద్రం .శంకరమ్మ సర్పంచ్ బెంద్రం.శంకరమ్మ మాట్లాడుతూ.. గ్రామంలో వీరు పేదలకు ప్రతీ ఒక్కరికీ ప్రతి నెల 10 కిలోల చొప్పున ఉచితంగా జైశ్రీరామ్ బియ్యం ఐదు సంవత్సరాల పాటుఅందజేయడం జరుగుతుం దన్నారు, నన్ను గెలిపించిన ప్రజల ఋణం తీర్చుక్కుం టునన్నారు నేను చెప్పిన ప్రతి హామి గ్రామ ప్రజలకు నెరవేర్చుతానన్నారు, ఈ బియ్యం పంపిణీ కార్యక్రంలో లబ్దిదారులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ సీతారామస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ విద్య



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 26** ఇల్లంతకుంట మండలం రామోజీపేట గ్రామంలో శ్రీసీతారామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా రాజన్నసిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ , సతీమణి తో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. గురువారం ఉదయమే స్వామివారి ఆలయానికి సతీ సమేతంగా చేరుకున్న సంగీతం శ్రీనివాస్ ఆలయంలో నిర్వహిస్తున్న స్వామివారి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించారు.సంగీతం శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## నాల్గవ తరగతి విద్యార్థి 121 శతక పద్యాల రికార్డును బద్దలు కొట్టిన విద్యార్థి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ . మీడియా టుడే : మార్చి 26 :** ఇల్లంతకుంట మండల పరిషత్ ప్రాథమికపాఠశాల కందికట్కూరు ఎస్సి కాలనీ ( రైలు బడి) పాఠశాల లో శతక పద్యాలు పఠనం చేసిన విద్యార్థులకు.. దారం సుశీల ఫౌండేషన్ తరపున డాక్టర్ రఘురామన్ అందించిన బహుమతుల వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నవీన సాహితీ వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాజమౌళి హాజరైనారు .ఈ కార్యక్రమంలో న్యాత శ్యామ్ కుమార్ 4 వ తరగతి విద్యార్థి, 121 శతక పద్యాలు పఠనం చేసి తన పాత రికార్డును బ్రేక్ చేశాడు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దారం సుశీల ఫౌండేషన్ తరపున అందించిన బహుమతుల ను ముఖ్య అతిథుల చేతులమీదుగా విద్యార్థులకు అందించారు ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# నర్సంపేట అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు

### ప్రజల్లో కొత్త ఆశలు - పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీపై ప్రత్యేక దృష్టి





**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 26,మీడియా టుడే.** నర్సంపేట పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా, అభివృద్ధి దిశగా తీర్చిదిద్దే క్రమంలో మున్సిపల్ యంత్రాంగం చురుగ్గా ముందుకు సాగుతోంది. పట్టణంలోని 24వ వార్డులో పారిశుధ్యం, సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సౌకర్యాలు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానందం దంపతులు స్థానిక ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నారు.వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వేసవికాలంలో నీటి కొరత లేకుండా అవసరమున్న ప్రాంతాల్లో కొత్త బోర్లు వేయడం, మోటర్లు అమర్చడం వంటి అంశాలపై ప్రజలకు భరోసా కల్పించారు.

**-మాదన్నపేట రోడ్డుకు కొత్త రూపు.. ప్రజల్లో ఆనందం..**

నర్సంపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మాదన్నపేట రోడ్డు ఇరువైపులా వెడల్పు చేయడం పట్ల స్థానిక ప్రజలు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఈ రహదారి ఇరుకుగా ఉండటంతో రోజువారీ రాకపోకల్లో తీవ్ర ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు, వాహనాల తిరుగుదలలో ఆటంకాలు ఎదురయ్యేవని స్థానికులు చెబుతున్నారు.అయితే మాదన్నపేట ప్రాంతం మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల అవసరాలను గుర్తించి రహదారి విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.రోడ్డును మరింత విస్తరించి, ఇరువైపులా సౌకర్యవంతంగా మార్చడంతో ప్రజలకు, వ్యాపారులకు, విద్యార్థులకు, వాహనదారులకు గణనీయమైన వెసులుబాటు కలుగుతోంది.

**-"ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండాలి"**

పట్టణంలోని ప్రతి ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలని, చెత్త సమస్య, మురుగు నీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు వెంటనే పరిష్కారం కావాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేసినట్లు సమాచారం.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని కూడా అధికారులను కోరారు.

**పాఠశాలల అభివృద్ధిపైనా దృష్టి**

24వ వార్డులోని జీడయ్యపల్లె ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, అక్కడ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.పాఠశాలలు బాగుంటేనే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**-పేదలకు సదుపాయాలే అసలు అభివృద్ధి**

పట్టణ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు మాత్రమే కాకుండా పేద ప్రజలకు, బస్తీల్లో నివసించే కుటుంబాలకు తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, ఇతర ప్రాథమిక సదుపాయాలు చేరడం కూడా ముఖ్యమని ప్రజలు చెబుతున్నారు.ఆ దిశగా మున్సిపల్ యంత్రాంగం కృషి కొనసాగితే పట్టణానికి మరింత మంచి రోజులు వస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసం**

ఇటీవల పట్టణంలో కనిపిస్తున్న అభివృద్ధి పనులు, పారిశుధ్యంపై చూపుతున్న శ్రద్ధ, తాగునీటి సమస్యల పరిష్కారంపై తీసుకుంటున్న చొరవ, రోడ్ల విస్తరణ వంటి చర్యలు చూసి నర్సంపేట ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు."ఇలా ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి ముందుకు వెళ్తే నర్సంపేట పట్టణం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుంది" అని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల మాట ఇదే...**

**"ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు తెలుసుకోవడం ఒక మంచి ప్రారంభం...**

**సమస్యలు విన్న తర్వాత పరిష్కారం చూపించడం అసలు అభివృద్ధి..."**

**అని వార్డు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.**

**నర్సంపేటలో అభివృద్ధి జోరు.. మాదన్నపేట రోడ్డుకు కొత్త రూపు**

నర్సంపేట పట్టణంలో పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పాఠశాల వసతులు, రహదారి విస్తరణ వంటి అంశాలపై దృష్టి పెట్టడంతో ప్రజల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యంగా మాదన్నపేట రోడ్ వెడల్పు వంటి పనులు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగితే నర్సంపేట పట్టణం రాబోయే రోజుల్లో మరింత ప్రగతి సాధిస్తుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

# సాంప్రదాయ క్రీడ అయిన కబడ్డీని భవిష్యత్ తరాలకు అందించాలి

### తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**నేలకొండపల్లి మార్చి 26 మీడియా టుడే**

శ్రీరామ నవమి సందర్భంగా ఏర్పాటుచేసిన నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. విజేతలైన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. యువకులు క్రీడల్లో రాణించాలంటే శిక్షణ అవసరమని గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి క్రీడలు జరిగినప్పుడే ప్రతి కలిగిన క్రీడాకారులను వెలికి తీయవచ్చునని ఆయన చెప్పారు. క్రీడల వలన యువతకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు ఉందని ఆయన చెప్పారు. ఇలాంటి క్రీడలు గ్రామీణ ప్రాంతాలలో మంచి వాతావరణాన్ని కలిగిస్తుందని. ఆయన చెప్పారు. క్రీడ నిర్వాహకులు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ. మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్. రాయల నాగేశ్వరరావు లను మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జె ల్రిపోతుల అంజిని. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రేగురి వాసవి. పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ల్రిపోతుల సత్యనారాయణ. భద్రాచలం ట్రస్ట్ బోర్డు మెంబర్ దోసపాటి శేఖర్. నిర్వాహకులు కోడి రెక్క వినోద్. మన్నె నరేష్. అన్నపూర్ణ. ఎడవల్లి నాగరాజు. కడియాల నరేష్. పి ఈ టి అన్నపూర్ణ. తదితరులు పాల్గొన్నారు జరుగుతున్న నాలుగు జిల్లాల కబడ్డీ పోటీలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్,మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సందర్శించారు.ఈసందర్భంగా కబడ్డీ పోటీల నిర్వాహకులు వారిని శాలువతో ఘనంగా సన్మానించారు..అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ఆకర్షించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం, సంప్రదాయ క్రీడలైన కబడ్డీని భవిష్యత్ తరాలకు అందించడం అనేది చాలా ముఖ్యమని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహాన్ని మానసిక పునరుత్తేజాన్నీ నింపుతాయని,యువతలో ఏకత్వ భావనను పెంచుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ పోటీల ద్వారా క్రీడల్లో రాణించే యువత టాలెంట్‌ను గుర్తించవచ్చని ఆయన పేర్కొన్నారు..

# సూర్యాపేట జిల్లాకు బొమ్మగాని ధర్మభిక్షం పేరు పెట్టాలి

### బీసీ నేత ధనుంజయ నాయుడు డిమాండ్



**( సూర్యాపేట జిల్లా )// హుజూర్నగర్ : మీడియా టుడే మార్చి 26 :** సూర్యాపేట జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం పేరు పెట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో దివంగత నేత బొమ్మగాని ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం అలాగే ఆ తరువాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ పోరాటం లో పాల్గొని అసమాన పోరాటాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిలిచిన ధీరుడు అని అట్టడుగు వర్గాల కుటుంబాల పిల్లలు చదువుకోవాలనే ఆకాంక్షతో సూర్యాపేట కేంద్రంగా ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేసి దాతల నుంచి విరాళాలు సేకరించి అట్టి సొమ్మును పేద కుటుంబాల పిల్లల చదువు కోసం వినియోగించి ఎందరినో గొప్ప వ్యక్తులుగా, శక్తులుగా తీర్చిదిద్ది తన యావత్ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసి మూడుసార్లు శాసనసభ్యుడిగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలిచినప్పటికీ చిల్లిగవ్వ ఆస్తి సంపాధించకుండా నిరాడంబ జీవితం గడిపిన బొమ్మగాని ధర్మభిక్షం పేరు సూర్యాపేట జిల్లాకు పెట్టడం ఎంతైనా సముచితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, జై గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పుల లక్ష్మీనారాయణ, బీసీ సంఘం నాయకులు ముత్యాల భాస్కర్,బుడిగే చంద్రయ్య గౌడ్,చామకూరి వీరయ్య గౌడ్,బత్తిని శ్రీనివాస్ గౌడ్, దొంతగాని వెంకటేశ్వర్లు గౌడ్,బండి శ్రీనివాస్,అనిల్, కొండ రాము గౌడ్, కిషన్ పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**డ్రోన్ కెమెరాలు,సీసీటీవీల పర్యవేక్షణలో భద్రాచలం పట్టణం**

**2000 మంది పోలీసులతో ప్రత్యేక నిఘా**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు : ఎస్పీ రోహిత్ రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు, మార్చి26(మీడియా టుడే):** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం,శనివారం నాడు జరగనున్న పట్టాభిషేకం మహోత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పేర్కొన్నారు.ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.సుమారుగా రెండు వేల మంది పోలీసులతో ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కొరకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్,ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు.భద్రాచలం పట్టణం మొత్తం డ్రోన్ కెమెరాలు,సీసీటీవీ లతో నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు.భద్రాచల పట్టణ,పరిసర ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులపాటు పోలీసు వారు విధించే ట్రాఫిక్ ఆంక్షలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.

# పీఎం స్వనిధి లబ్ధిదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు : లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఖమ్మం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ ) ఆదేశాల మేరకు, ఖమ్మం మెప్మా (మెప్మా ) సమన్వయంతో పీఎం స్వనిధి (పీఎం స్వానిధి ) లబ్ధిదారులైన వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక 'ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం' నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ ఏజీఎం యశ్వంత్ సాయి, ఖమ్మం ఎల్‌డీఎం ఏ. రవి ప్రసాద్, టీఎంసీ సుజాత, టీజీబీ రీజినల్ మేనేజర్ ప్రసన్న కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎం హరినాథ్, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీనివాస్ మరియు ఇతర బ్యాంక్ అధికారులు, సీఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులు వీధి వ్యాపారులకు ఈ క్రింది అంశాలపై అవగాహన కల్పించారు:పొదుపు అలవాటు: వ్యాపార లాభాల్లో కొంత భాగాన్ని భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేయడంలోని ప్రాముఖ్యత.డిజిటల్ లావాదేవీలు: నగదు రహిత చెల్లింపుల ద్వారా లభించే క్యాష్‌బ్యాక్ మరియు ఇతర ప్రయోజనాలు.కేవైసీ అండ్ సైబర్ మోసాలు: బ్యాంకు ఖాతాల భద్రత, ఓటీపీ ఎవరికీ చెప్పకూడదని మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బీమా పథకాలు: పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబుక్ ) మరియు పీఎం సురక్ష బీమా యోజన (పృసబ్య ) ద్వారా తక్కువ ప్రీమియంతో లభించే రక్షణ.అదనపు రుణాలు: రుణాలు సకాలంలో చెల్లించడం ద్వారా తదుపరి విడతల్లో పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశం.ఈ సదస్సులో సుమారు 100 మంది లబ్ధిదారులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా ముగిసింది.

# కామ్రేడ్ మెదరమెట్ల అనసూయకు సంతాపం

## కె.వి సత్యనారాయణ



**( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 26**
మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ఒక విప్లవ జ్యోతి నేల వారినది తెలంగాణగడ్డపై భూస్వామ్య వ్యవస్థకు, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా సాగిన వీరోచిత పోరాట నాయకులు మేదర మెట్ల సీతారామయ్య భార్య మెదర మెట్ల అనసూయ (96) గురువారం స్వర్గస్తులయ్యారు. ఈ వార్త తెలిసిన వెంటనే వెలిదండ శోకసముద్రంలో మునిగిపోయింది.వెలిదండ విద్యార్థుల భవిష్యత్తు కోసం, వెలిదండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఒక ఎకరం మూడు కుంటల భూమిని, కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ టీవీ విరాళంగా అందజేసి విద్యాభివృద్ధికి ఈ కుటుంబం కృషి చేస్తున్నది. ఈ సందర్భంగా అనసూయ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు కే కనకయ్య ఎం చంద్రయ్య ఆధ్వర్యంలోవిద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవి సత్యనారాయణ, బి రాజ్యం మాట్లాడుతూ వీరు సమకూర్చిన భూమిలో విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న వేలాది మంది విద్యార్థుల రూపంలో వారి పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు.1945 నుండి 1952 వరకు సాగిన సాయుధ పోరాట కాలంలో, నిర్బంధాలను ఎదుర్కొంటూ కూడా కుటుంబ బాధ్యతలను భుజాన వేసుకుని, ఒక యోధుడి భార్యగా ఆమె ప్రదర్శించిన ధైర్యం మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో రామిశెట్టి లక్ష్మయ్య, సివి రావు, బుచ్చారావు, ఆంజనేయులు, వెంకటరెడ్డి, సువర్ణ, రామారావు, శంకరయ్య, రవీందర్, లక్ష్మారెడ్డి, నాగయ్య, పెంటయ్య, కనకమ్మ, రమాదేవి, రాణి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో పశువైద్య సేవల బలోపేతానికి ఎంత ఖర్చయినా వెనుకాడేది లేదు : జిల్లా కలెక్టర్

**- ప్రతీ ఇంట్లో లాభాల పాడి వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం లక్ష్యం-**

**- ?మెరుగైన వైద్యానికి కావలసిన అన్ని సౌకర్యాల ఏర్పాటు**




**కోదాడ, మార్చి 26 (మీడియా టుడే)-:**
చికిత్స కన్నా నివారణ మేలన్న సామెత అనుసరించి పశువైద్యం ప్రజావైద్యం కన్నా ప్రాముఖ్యం అని జిల్లాలో పశువైద్యసేవలు అభినందనీయం అని కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన పశువాద్యాధికారుల సమావేశం లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రశంసించారు. పశు ఆరోగ్యం, జాతి అభివృద్ధికి కృత్రిమ గర్భధారణ, ఆడదూడల కోసం లింగవిభజన వీర్యం వాడకం, వ్యాధుల నివారణకు టీకాలు మొదలు వినూత్నంగా పిచ్చుక, పక్షులు, ఉడుత,పిల్లి కుక్క,కోతి కొండెంగ బాతు కోడి నుండి గొర్రె మేక ఆవులు గేదెల వరకు సమస్త జంతువులకు అత్యవసర వైద్యంతో పాటు ఆపరేషన్లు విరిగిన కాళ్ళకు రాడ్లు వేయడం, ఆర్థోపెడిక్ సర్జన్ల సహకారం తో కుక్కలకు వెన్నెముక ఆపరేషన్స్ , సీపీఆర్, అంటూ అన్ని రకాల వైద్య సేవలతో పాటు , డెంటల్, ఆప్తాల్మిక్, క్రిటికల్ కేర్ తోపాటు ఈ మధ్య ఆంధ్రాలో కోడి పందాల్లో కాళ్ళు రెక్కలు విరిగి గాయాలైన పందెం కోళ్లకు కూడా మనజిల్లాలో వైద్యం అందించడం సంతోషంగా ఉందన్నారు. శాఖ లక్ష్యాల పురోగతి సమీక్షించిన కలెక్టర్ నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించిన శాఖ పశుసంవర్ధక శాఖ అని జిల్లాలో మరింతమెరుగైన సేవలతో పశుపోషకుల ఆదాయమార్గాలను పెంచడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు అవసరాలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. వివిధ మండలాల పశువైద్యులు అభ్యర్థించిన అభ్యర్థనలను సావదానంగా ఆలకించిన కలెక్టర్ , జిల్లాలోని అన్ని పశువైద్యశాలల్లో ప్రజా సమాచారం కోసం పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాటు, శౌచాలయాల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, ఆపరేషన్ పరికరాలకిట్లు , పశుపోషకుల పెట్టుబడి ఖర్చు తగ్గించి పాడి లాభాల బాటలో నడపడానికి రివాల్వింగ్ ఫండ్ తో ఖనిజ లవణ మిశ్రమం, కాల్షియం, ఇతర పశుపోషకాలు, పశువైద్య యూనివర్సిటీ నుండి పశువుల దాణా తదితరాలు అందించడానికి మరియు మున్సిపాలిటీ పట్టణాల్లో వ్యాధిసోకిన పశువులను ఆసుపత్రికి తీసుకువచ్చి మరలా ఇంటి వద్ద దింపడానికి హైడ్రాలిక్ అంబులెన్స్ ల ఏర్పాటు , తో రైతులకు చేయూత మరియు పశుపోషణపై కాలానుగుణ యాజమాన్య మెలకువలపై శిక్షణలు, ప్రతీ నియోజక వర్గానికి క్రిటికల్ ఆపరేషన్లకోసం ఆర్థోపెడిక్ సర్జరీ పరికరాల కిట్టు ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉందని పశుగ్రాసం కొరత తీర్చడానికి కావలసినంత పశుగ్రాస విత్తనాలు అందిస్తామని, ఆసక్తి గల సమభావన సంఘాలతో పశుగ్రాసాలు పెంచి జిల్లాలో పశుగ్రాస బ్యాంక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. కోదాడ లో దాతల సహకారంతో పశు ఔషధ బ్యాంక్ ఏర్పాటు తో అనతికాలంలో పశు పోషకులకు కోట్ల రూపాయల అదనపు సంపద సృష్టించడం అభినందనీయమని జిల్లాలో ఇదే తరహాలో ఇతర పశువైద్యశాలల్లో పశు ఔషధ బ్యాంక్ ల ఏర్పాటుకు కృషి చేయాలి అన్నారు దొడ్లో పుట్టే దూడాలన్నీ ఆడదూడలే కావాలంటే లింగ విభజన వీర్యం ఒక్కటే మార్గమని దీని ఖరీదు ఎక్కువగా ఉండడంతో రైతులు ఉపయోగించుకోలేకపోతున్నారని జిల్లాలో ఒక సీజన్ మొత్తం అన్ని పశువులకు ఈ వీర్యాన్ని ఉచితంగా ఇవ్వడానికి నిధులు ఇస్తానని ఈ సారి జిల్లాలో అన్ని పడ్డ దూడలే జన్మించాలని సూచించారు. జిల్లాలో 55 ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని అడిగిన జిల్లా అధికారికి ఆ పోస్టు లను అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఇవ్వడానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. కోదాడ, చిలుకూరు ఆసుపత్రులకు అల్ట్రా సౌండ్ కలర్ డాప్లర్ స్కానింగ్ యంత్రాలకు నిధులు ఇచ్చామని 50 పశువైద్య శిబిరాలకు కూడా నిధులు ఇవ్వడం జరిగింది అన్నారు ఆసుపత్రుల్లో వైద్యులకు కుర్చీ టేబుల్స్, ఉపాధిహామీలో పశువులకొట్టాల మంజూరీ తక్షణమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కరెంట్ బిల్లుల సమస్యతో ఆసుపత్రులకు కరెంట్ నిలిపి వేసే విషయాన్ని పశువైద్యులు తెలుపగా వెంటనే విద్యుత్ యస్ ఈ కి ఫోన్ ద్వారా ఎట్టి పరిస్థితిలో వైద్యశాలల కరెంట్ నిలుపరాదని ఆదేశాలు ఇచ్చారు ఇచ్చిన హామీలను త్వరగా అమలుపరచడానికి తరితగతిన ప్రతిపాదనలు పంపాలని జిల్లా అధికారిని ఆదేశించారు. దశాబ్దాలుగా శాఖలో ఉన్న సమస్యలను చెప్పినా శాఖ ద్వారా పరిష్కారం కాకపోగా ఒకే ఒక్క సమావేశంతో సకల సమస్యలను ఉన్న పలాన పరిష్కరిస్తూ నిధులిచ్చి మిగిలిన వాటికి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని జిల్లా అధికారి ని ఆదేశించిన జిల్లా కలెక్టర్ డైనమిజాన్ని రైతులకోసం తాపత్రయాన్ని శాఖ మీద ప్రమకి సంభ్రమాత్సర్యాలతో కరతాళ ధ్వనులతో కృతజ్ఞతలు తెలిపిన పశు వైద్యులు సమాజంలో నూటికి 98.7 శాతం ప్రజలు పశు ఉత్పత్తులైన పాలు, మాంసం, గుడ్లు ఆహారంగా తీసుకుంటున్నారని, వారంతా ఆరోగ్యంగా ఉండాలంటే పశువైద్యం పటిష్టంగా ఉండాలని మీరు పనిచేయడానికి శాఖల సౌకర్యాలు నేను ఇస్తాను ప్రజలకోసం మీరు పని చేయండి, ఇకనుండి ఆక్స్మిక తనికీలు కూడా చేస్తానని అందరూ అంకిత భావంతో పని చేసి పశు ఆరోగ్యంతో పశుపోషకుల ఆదాయం పెంచి జిల్లాకి మంచి పేరు తేవాలని సూచించారు.సమావేశంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవ అధికారి డా బి శ్రీనివాసరావు అసిస్టెంట్ డైరెక్టర్ లు డా వెంకన్న డా పి పెంటయ్య , డా సత్యనారాయణ, డా బి వి ప్రసాద్ , పశువైద్యులు పాల్గొన్నారు

# తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం**




**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 26,మీడియా టుడే.**
నర్సంపేట పట్టణం లో తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (TVAEJAC) ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ విద్యుత్ సంస్థలలో దాదాపు 19,680 మంది ఆర్టిజన్లు, హెల్పర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, ఏఈలు, సబ్ ఇంజినీర్లు మరియు ఇతర సిబ్బంది పని చేస్తున్నప్పటికీ, గత 9 సంవత్సరాలుగా ఎలాంటి పదోన్నతులు లేకుండా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే, తెలంగాణ విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికులు కూడా ఎన్నో సమస్యలతో బాధపడుతున్నారని, వీరి సమస్యలను ప్రభుత్వం మరియు సంస్థల యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ ౦వాాజుజీూాజ జాయింట్ సెక్రటరీ కల్లం రవీందర్, వైస్ చైర్మన్ దేవేందర్, క్రిస్టియన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా జాయింట్ సెక్రటరీలు, సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్ స్థాయి నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు(1) 19,000 మంది ఆర్టిజన్లకు పూర్తి స్థాయిలో పదోన్నతులు కల్పించాలి..(2) 1,600 మంది సూపర్వైజర్లకు మరియు అసిస్టెంట్ ఇంజినీరింగ్ కేడర్లకు పదోన్నతులు ఇవ్వాలి.(3) అవుట్‌సోర్సింగ్, స్పాట్ బిల్లింగ్, ౧ూవీ మరియు ఇతర కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

# జాతీయ రహదారి విస్తరణలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 26, 2026:**
జాతీయ రహదారి 63 విస్తరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం తిమ్మాపూర్ ప్రాంతంలో ఆర్మూర్ నుండి చంద్రాపూర్ జాతీయ రహదారి 63 పనులను మండల తహసిల్దార్ సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణ పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మందమర్రి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును మండల తహసిల్దార్ సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజలింగులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలని, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను నిబంధనలకు లోబడి చేపట్టేలా అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను, ఇతర పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నివాసాల నుండి సేకరించిన చెత్తలో ఉపయోగకరమైన వాటిని వేరుచేసి సెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండల ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు

## గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిక్షం గౌడ్

( మీడియా టుడే గరిడేపల్లి మార్చి 26 )



లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలు కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనది తరతరాలకు ఆదర్శనీయమైనదనీ, ఈ శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని ఆ దివ్య మూర్తులను ప్రార్థిస్తున్నానని మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిక్షం గౌడ్ అన్నారు.ధర్మం పట్ల శ్రీరాముని నిబద్ధత, లక్ష్మణుని అనుసరణ, భరతుని బాధ్యత, హనుమంతుని సేవభావం గొప్పవనీ, వీటిని మన జీవితంలోనూ అలవరచుకోవాలని, శ్రీరాముడు తన వారిని ఎలా కాపాడుకున్నాడో, మనం అలాగే మన మీ మీ ప్రియమైన వారిని అలానే కాపాడుకుంటూ ఆనందంగా ఉండాలని, సత్యం, ధర్మం, న్యాయం అనే శ్రీరాముని ఆదర్శాలు మన జీవితానికి వెలుగునివ్వాలని కోరుకుంటూ, మండలప్రజలందరికీ ఉద్యోగస్తులకు అధికారులకు వ్యాపారములకు రైతులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

# వేసవి తాపం అంగన్వాడి చిన్నారులకు శాపం

**అంగన్వాడి చిన్నారులకు ఒంటి పూట బడులు పెట్టాలి**

**ఆయా సెంటర్లో మౌలిక వసతులు కల్పించాలి.. సిఐటియు జిల్లా నాయకులు**

**మద్దాల ప్రభాకరరావు డిమాండ్**

**మీడియా టుడే మధిర:**



ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాలలో ప్రభుత్వం ఒంటి పూట బడులు నిర్వహిస్తుంది కానీ అంగన్వాడీ కేంద్రాల్లో పసిపిల్లలకు ఒంటి పూట బడులు నిర్వహించకపోవడం విడ్డూరమన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి ఎర్రుపాలెం మండలం కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో సరైన సదుపాయాలు లేక అద్దె భవనాల్లో ఉక్కపోతతో వేసవి వేడికి తట్టుకోలేక చిన్నారులు మగ్గుతున్నారు. పెద్ద పిల్లలకు ఇచ్చిన ఒంటిపూట బడులు చిన్నారులు కూడా ఇస్తే వారి ఆరోగ్యం మెరుగవుతుందని వేసవి తాపం వారికి శాపం కాకూడదని సిఐటి జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అసలే అరకొర అద్దె భవనాలు వసతులులేమితో కొట్టుమిట్టాడుతున్న అంగన్వాడీ కేంద్రాలు అనేకం ఉన్నాయని ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఆయా కేంద్రాల్లో ఉష్ణతాపాన్ని తట్టుకోలేక పలు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని విచార వ్యక్తం చేశారు. కేంద్రాల్లో వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు మౌలిక వసతులు కల్పనకు చర్యలు చేపట్టాలని ఆయన సంబంధిత అధికారులను కోరారు. చిన్నారుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీ కేంద్రంలో కూడా ఒంటి పూట బడులు విధానాన్ని అమలు చేయాలని మద్దాల ప్రభాకరరావు విజ్ఞప్తి చేశారు.

# ఈ నెల 28న చెరువు మాదారంలో జరిగే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## వైద్యాధికారి రచ్చ శ్రావణ్‌కుమార్

నేలకొండపల్లి మార్చి 26 మీడియా టుడే



ఈనెల 28న నెలకొండపల్లి మండల పరిధిలోని చెరువు మాదారం గ్రామంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు

**మీడియా మిత్రులకు అందరికీ నమస్కారం !**

ఈ సమాచారము మీ మీ పత్రికల నందు ప్రచురించవలసిందిగా విజ్ఞప్తి చేయుచున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగముగా ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు శ్రావణ్ కుమార్ చెప్పారు. ఈ మెగా హెల్త్ క్యాంపు కి ప్రముఖ వైద్యులు డాక్టర్ సునీల్ (జనరల్ మెడిసిన్ ), డాక్టర్.సూర్యశారద( స్త్రీ ప్రత్యేక వైద్య నిపుణులు) డాక్టర్ పాషా (పిల్లల వైద్య నిపుణులు), డాక్టర్ పావని(నేత్ర వైద్య నిపుణులు) డాక్టర్.రుష్మిత( ఎముకల వైద్య నిపుణులు), డాక్టర్ ఎస్ టి రాణి (దంత వైద్య నిపుణులు) వీరంతా అందుబాటులో ఉండి ఉచిత వైద్య సేవలందిస్తారని ఆయన చెప్పారు.శ అవసరమైన వారికి అన్ని పరీక్షలు నిర్వహించి, మందులు ఇవ్వడం జరుగుతుంద ని శ్రావణ్ కుమార్ చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెరువుమాదారం పరిధిలో ఉన్న ప్రజలందరూ, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రమాద బీమా చెక్కు అందజేత

**రాయికల్-మీడియా టుడే-మార్చి 26:**



రాయికల్ పట్టణంలోని గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారురాలు అల్లకొండ జమున ప్రమాదవశాత్తు మృతి చెందగా....నామిని ఆమె కుమారుడు అల్లకొండ సుధాకర్ కు గురువారం లక్ష రూపాయల చెక్కును ఎస్సై సుధీర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై, బ్రాంచి మేనేజర్ మధు మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపారులు, ఉద్యోగ వర్గాలకు గాయత్రి బ్యాంకు రుణ సేవలు అందిస్తూ, నామమాత్రపు చార్జీలతో ప్రమాద భీమా కల్పించడం ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు భరోసా కల్పిస్తోందని తెలిపారు. తక్కువ వడ్డీ రేట్లతో బంగారు ఆభరణాలపై రుణాలు, రైతులకు వ్యవసాయ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆఫీసర్ రాము, జూనియర్ ఆఫీసర్ ఆసీఫుద్దీన్, గంగాధర్, కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పన్నులను 100 శాతం వసూలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 26, 2026:**

మున్సిపల్ పరిధిలో పన్నులను 100 శాతం వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి పన్నుల వసూలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి కొరకు పన్ను వసూలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను త్వరితగతిన వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పన్నుల వసూలు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వేసవికాలం అయినందున ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు నిబంధనల ప్రకారం త్వరగా ఇల్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కౌన్సెలింగ్ ఫిర్యాదుల పరిష్కార హాల్‌కు సింగరేణి సిఎస్ఆర్ నిధులు.

## సిఎస్ఆర్ ద్వారా సమాజాభివృద్ధికి సింగరేణి కృషి - జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.

**మణుగూరు,మార్చి 26(మీడియా టుడే):**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద మణుగూరులో కౌన్సెలింగ్ఢ ఫిర్యాదుల పరిష్కార హాల్ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేసింది. తొలి విడతగా రూ.25 లక్షల చెక్కును జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజుకు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అందజేశారు.ఈ ప్రాజెక్ట్ అమలుకు సింగరేణి ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ మధ్య అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరింది. ఈ హాల్‌లో ఆధునిక సదుపాయాలతో పాటు ఫిర్యాదుల స్వీకరణ, కౌన్సెలింగ్ సేవలు ఒకే వేదికలో అందుబాటులో ఉంటాయి. ప్రజలు సులభంగా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధంగా మౌలిక వసతులు, టాయిలెట్ సదుపాయాలు కూడా ఏర్పాటు చేయనున్నారు.జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ, సింగరేణి కార్యకలాపాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ఇటువంటి మౌలిక వసతులు సమాజానికి ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసి త్వరితగతిన పరిష్కారం పొందేందుకు ఈ హాల్ సహాయపడుతుందని పేర్కొన్నారు.నిధుల వినియోగం, పనుల పురోగతిని సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తారని, వినియోగ ధృవపత్రాలు, ఆడిట్ ప్రక్రియలు కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. పనులు పూర్తయిన



తర్వాత ఆస్తి నిర్వహణ బాధ్యత సంబంధిత ప్రభుత్వ శాఖదేనని వివరించారు.జిల్లా ఎస్పీ పి. రోహిత్ రాజు మాట్లాడుతూ, సి ఎస్ అర్ కింద నిధులు మంజూరు చేసిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ హాల్ ద్వారా పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని, ఫిర్యాదుల పరిష్కారం వేగవంతమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, డిజిఎం (సివిల్)శివ ప్రసాద్ పాల్గొన్నారు.

# సొంతింటి కలకు ప్రభుత్వ అర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - -ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి.**

**--ప్రతి మండలంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి.**

**-అధికారులు నిర్మాణాల పురోగతిని నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి.**

**తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఇస్లావత్ తండా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 802 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 736 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో, కొన్ని గృహ ప్రవేశాలకు సిద్దంగా, రూఫ్ స్థాయి, లేంటల్ స్థాయి, బేస్మెంట్ స్థాయిలలో ఉన్నాయని తెలిపారు.పునాది పూర్తయిన తర్వాత, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించుటకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్దం చేయాలని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని, ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించుకోవాలని, దశలకు అనుగుణంగా బిల్లు వస్తున్నాయి కాబట్టి నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి లబ్ధిదారు సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని తెలిపారు.అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని, తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు, సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, హౌజింగ్ డిఇ జగ్రాం, ఏఇ నవ్య, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కోలాలు మానండి

**- సహజ పానీయాలు త్రాగండి**

**-జన విజ్ఞాన వేదిక ఖమ్మం అధ్యక్ష కార్యదర్శులు**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




జన విజ్ఞాన వేదిక ఖమ్మం శ్రీరామనవమి సందర్భంగా 27-03-2026 శుక్రవారం రోజున కోలాలు మానండి సహజ పానీయాలు తాగండి కరపత్రాలు, మజ్జిగ- పంపిణీ కార్యక్రమం జరిగే ప్రదేశాలు 1 రోటరీ నగర్ పర్ణశాల అలవాలనాగేశ్వరావుమోహన్, ఇతరులు 2 రామ సాయి మందిరం వెంకటగిరి బ్రిడ్జి వద్ద డా . సుబ్బారావు ,ఫైర్ రామకృష్ణ ఏసోబు 3 రాపర్తి నగర్ 2బీసీ కాలనీ పగడాల నాగేశ్వరరావు పాలడుగు నాగేశ్వరరావుమురళి నగేష్ 4 సాయి గణేష్ నగర్,ఎల్ వి రెడ్డి,రామచందర్,కె రామారావు,కె సీతారాములు 5 సాయి ప్రభాత్ నగర్2 పెద్ద తండా పి ఐలయ్య వి వెంకటరమణపైన చెప్పిన ప్రదేశాలలో ఆ బాధ్యులే కాకుండాఅందుబాటులో ఉండే మన కార్యకర్తలు అందరూ పాల్గొనవలసిందిగా కోరుచున్నాము, అని జన విజ్ఞాన వేదిక బాధ్యులు తెలియజేశారు.

## ఆలయానికి స్టీల్ ప్లేట్లు అందజేత



**రాయికల్-మీడియా టుడే-మార్చి 27:**
రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శ్రీ వేంకట సాయి సేవా సమితి సభ్యులు గురువారం శ్రీ సీతారామచంద్ర ఆలయానికి 20వేల విలువగల 250 స్టీల్ ప్లేట్లను ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ఆరోగ్యానికి కలిగే నష్టాలను గుర్తించి ఇలాంటి చర్యలు తీసుకోవడం అవసరమని తెలిపారు. .ఈ కార్యక్రమంలో వెంకట సాయి, సభ్యులు అంబాల రాంరెడ్డి, దశమందం రాంరెడ్డి, దశమందం లక్ష్మణ్, వట్టిమల్ల రాజసాగర్, సంద భూమ నర్సయ్య, బద్దినపల్లి లింగం, చింతలూరి కమలాకర్, కొల్లూరి నర్సయ్య, అయిత కళాధర్, గడ్డం మల్లారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కోల రాజు, సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు, దుగ్యాల రాజేశ్వర్ రావు, అయిడ్లేని గంగారెడ్డి, గుజ్జుల కిరణ్, దుగ్యాల రమాపతి రావు, సూర విజయ్, ఏనుగంటి పెద్ద లింబన్న తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి కీసర సీఐ ఆంజనేయులు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర మార్చ్ 26**




గురువారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని స్ఫూర్తి కాలేజీలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు “అరైవ్ అలైవ్” కార్యక్రమం నిర్వహించారు. ఇన్స్పెక్టర్ అర్కపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశిస్తూ సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ,ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదురాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ఎంత ప్రమాదకరమో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు హరిప్రసాద్, నాగరాజు, విద్యార్థులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీరామ కథ పారాయణం

**రాయికల్-మీడియా టుడే-మార్చి 27:**



రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని దుర్గామాత మండపంలో కనికరకపు వీరస్వామి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బొమ్మిడి నరేష్ శ్రీరామ కథ పారాయణం భక్తి శ్రద్దలతో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... శ్రీరామ కథ పారాయణం అత్యంత పుణ్యప్రదమైనదని, మనసు ప్రశాంతతను, ఆత్మవిశ్వాసాన్ని, ధర్మ మార్గంలో నడిపే శక్తిని ఇస్తుందని ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిండిగాల గంగు రామస్వామి, ఉప సర్పంచ్ దుంపల నర్సారెడ్డి, వార్డు సభ్యులు చెట్లపెల్లి అంజన్న, తోట్లె రాజరెడ్డి, దొమ్మటి లావణ్య, నాయకులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవాలకు 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు: ఎస్పీ మహేష్ బి. గితే

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**
**మీడియా టుడే : మార్చి 26 :**



( **నేడు** శుక్రవారం రోజు వేములవాడ రాజన్న క్షేత్రంలో జరిగే సీతారాముల కళ్యాణోత్సవంతో పాటు జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా 300 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.ఈసందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి రాముల వారి కళ్యాణం సందర్భంగా వేములవాడ రాజన్న క్షేత్రానికి భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని , ఇన్‌చార్జ్ అధికారులు తమ క్రింది సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి,ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఎస్పీ సూచించారు. ఈనెల 28వ తేదీ శనివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు మరియు ఇతర సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ రాజీ పడదగిన కేసులను గుర్తించాలని సూచించారు.అలాగే, సంబంధిత కక్షిదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకునేలా ప్రోత్సహిస్తూ రాజీ కుదిరే విధంగా చైతన్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి,శ్రీనివాస్,సి.ఐ లు శ్రీనివాస్, వీరప్రసాద్, మొగిలి,ఎస్.ఐ లు పాల్గోన్నారు

### శాతవాహన విశ్వవిద్యాలయంలో ఘనంగా ముగిసిన

# “శాతవాహన కామర్స్ సదస్సు”

### గ్రామీణ ప్రాంతాలలో సాంకేతికతతో సమ్మిళిత వృద్ధిని సాధించాలి - రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్

### యువతే సాంకేతికత సహాయంతో పారిశ్రామికవేత్తలుగా మారాలి - ఆచార్య రాంబాబు



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 26 :**
శాతవాహన విశ్వవిద్యాలయంలో రెండు రోజుల సదస్సు “ట్రాన్స్ఫర్మేటివ్ రోల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ ఇన్ ది జర్నీ ఆఫ్ 2047” పై ఘనంగా ముగిసింది.ఈ సదస్సు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పెద్దపల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ సదస్సు లక్ష్యాలైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించుకొని వ్యాపార నిర్ణయాలు, కస్టమర్ అనుభవం, గొలుసుకట్టు విధానాలలో డేటా అండ్ అనాలిటిక్స్ లో పారదర్శకత ఎలా సాధించగలమో, అనేక పత్రాల ద్వారా విపులంగా తెలుసుకోవడం జరిగిందని వీటి ద్వారా డిజిటల్ నైపుణ్యాలు పెంపొందించుకొని మహిళలు పరిశ్రమలు నెలకొల్పి నూతన ఆర్థిక వ్యవస్థలో ఎలా భాగస్వాములు అవుతారో తెలియజేయడం జరిగిందని సదస్సు లక్ష్యాలను చేరుకుందని అలాగే డిజిటల్ సాంకేతికతతో పర్యావరణ అనుకూలమైన వృద్ధిని సాధించడానికి అందరూ ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆచార్య రాంబాబు మాట్లాడుతూ యువత మహిళలు సాంకేతికత ఆధారంగా సాంప్రదాయ నిర్వహణ పద్ధతుల నుండి డేటా ఆధారిత నిర్ణయాల వైపు అడుగులు వేయడమే వికసిత్ భారతం చేరుకోవడం అని దీనివలన నగరాలకే పరిమితం కాకుండా సాంకేతికత గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న వ్యాపారాలకు కూడా చేరుకుంటుందని తెలియజేశారు.సదస్సు నిర్వాహకులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సు లో సమర్పించిన పత్రాలు కొత్త ఆలోచనలు ఇచ్చాయని డిజిటల్ శక్తితో దేశాన్ని 2047 వరకు అగ్రగామిగా నిలబెట్టే బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేస్తూ మారుతున్న టెక్నాలజీ ని అందిపుచ్చుకొని సాంకేతికతను ఎలా వాడాలో తెలుసుకోవాలన్నారు.డాక్టర్ నారాయణ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ , అమర్ కంటక్, మధ్యప్రదేశ్, మాట్లాడుతూ వ్యాపార వాయిద్య రంగాలలో సురక్షితమైన బ్లాక్ చైన్ లావాదేవీలు మరింత పారదర్శకతను అందిస్తాయని దీనివలన వినియోగదారులే కాకుండా ఉత్పత్తిదారులు కూడా సాంకేతికను విరివిగా వాడుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. గౌరవ అతిథులుగా డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బిజినెస్ మేనేజ్మెంట్ , డాక్టర్ ఇ. మనోహర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బిజినెస్ మేనేజ్మెంట్ పాల్గొన్నారు.ఈ పరిశోధన పత్రాలని ఐఎస్ఎస్ఎన్ జర్నల్ ఐదు భాగాలుగా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈసెమినార్ ల లోని పరిశోధన పత్రలోనని నాలుగు విభాగాలుగా విభజించి నాలుగు విభాగాలలో బెస్ట్ పేపర్స్ అవార్డ్స్ ఇవ్వడం జరిగింది. మొదటి టెక్నికల్ సెషన్లో డాక్టర్ మనోజ్ కుమార్ఉ చెవుల రేవతి కౌన్సిలర్ ఆర్ఎస్వైచ్చి సర్వీస్ సెంటర్ “ది పర్ఫామెన్స్ అండ్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియన్ ఎయిర్పోర్ట్ అండర్ పి పి పి మోడల్” అనే అంశం పరిశోధన పత్రానికి అలాగే టెక్నికల్ సెషన్ 2 లో జనగం రాకేష్ ఉ సుహానా కౌసర్ “డార్క్ ఫ్యాషన్స్ ఇన్ ఇండియన్ ఫిలిం టెక్ అప్లికేషన్స్” అనే పరిశోధన పత్రం, డాక్టర్ ఎం దుర్గాప్రసాద్ఉడాక్టర్ బలుసు నందిని “ఆటోనమస్ బిజినెస్ డిసిషన్ గవర్నెన్స్ ఇంజన్ రెస్క్ వేర్ ఫ్రేం” పరిశోధన పత్రంకు అలాగే టెక్నికల్ సెషన్ 3 డాక్టర్ సురేష్ చంద్ర, డాక్టర్ బి . పరుషరాములు డాక్టర్ కొత్తకొండ రేఖా “పవర్ ఆఫ్ ఉమెన్ అండ్ ఫ్రీ మొబిలిటీ ఎవల్యూషన్ ఆఫ్ ది పబ్లిక్ పాలసీ” అనే పరిశోధన పత్రం గాను అలాగే టెక్నికల్ సెషన్- 4 డా. కె. తిరుపతి ఉఫరియల్ ఖాణం “ఇంపాక్ట్ ఆఫ్ ఉమెన్ ఇంటర్ ప్రెటర్ షిప్ ఆన్ విమెన్ ఎంపవర్మెంట్ స్టడీ” అనే పరిశోధన పత్రం గానూ అలాగే దీప్తి బొప్పిడి కి లభించిందని వివరించారు.ఈ కార్యక్రమానికి సెమినార్ కో కన్వీనర్స్ డాక్టర్ కె తిరుపతి, డాక్టర్ బి నరేష్, డాక్టర్ బి. పరుశురాములు వివిధ కళాశాలల ఫ్యాకల్టీ, డెలిగేట్స్, మేనేజ్మెంట్ అధ్యాపకులు డా.ఈ.మనోహర్ ,డా. ఎన్ వి శ్రీరంగ ప్రసాద్, డా. రాజేష్, డా. మల్లారెడ్డి, డా. బిక్షపతి, డా. అమరవేణి,డా.టి. కృష్ణ కుమార్,డాక్టర్ ఎం మనోజ్ కుమార్ , సావిత్రి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్‌గా దోసపాటి శేఖర్ నియామకం



**నేలకొండపల్లి మార్చి 26 మీడియా టుడే**
నేలకొండపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త దోసపాటి శేఖర్ ను భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ఎటువంటి పదవులు ఆశించకుండా. నీతి నిజాయితీ గల కార్యకర్తగా పనిచేశారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు సైతం చేసేవారు. వారి తల్లిదండ్రుల దగ్గర నుంచి వారి ప్రయాణంకాంగ్రెస్ పార్టీలోనే కొనసాగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ నేలకొండపల్లి ఎంపీటీసీగా ఆయన సతీమణి దోసపాటి కల్పనకు పార్టీ టికెట్ ఇచ్చింది. ఆమె ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు.భద్రాచలం దేవాలయాన్ని నిర్మించడంలో నేలకొండపల్లికి చెందిన అప్పటి తాసిల్దార్ (కంచర్ల గోపన్న. భక్త రామదాసు ఎన్ని ఆటంకాలు ఎదురైనా భద్రాచలంలో ఆలయ నిర్మాణం చేపట్టారు. అప్పట్లో ఆయన్ని గవర్నమెంట్ డబ్బులతో దేవాలయాన్ని నిర్మించావ ని పై అధికారులు చే రసాలలో వేసిన విషయం విధితమే. అప్పటి నుంచి భద్రాచలం దేవస్థానం కమిటీలో నేలకొండపల్లికి సముచి త స్థానం కల్పించేవారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో నేలకొండపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిన కొత్త జనార్దన్ రావు ను భద్రాచలం బోర్డు మెంబర్ గా నియమించారు. ఆ తర్వాత తెలుగుదేశం గవర్నమెంట్లో నేలకొండపల్లికి చెందిన వంగవీటి పెదకిష్టారావును. భద్రాచలం బోర్డు మెంబర్గా నియమించారు. అనంతరం గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం నేలకొండపల్లికి స్థానం కల్పించకపోవడం గమనార్హం. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం ప్రారంభించింది. అందులో భాగంగానే నేలకొండపల్లికి చెందిన దోసపాటి శేఖర్ ను భద్రాచలం ట్రస్ట్ బోర్డు మెంబర్గా నియమించా రు. ఈ సందర్భంగా దోసపాటి శేఖర్ మాట్లాడుతూ. నా మీద నమ్మకం ఉంచి నన్ను భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్కకు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి.ఖమ్మంపార్లమెంట్ సభ్యుడు.రామ సహాయంరఘురామిరెడ్డికి. రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణకు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఇండ్ల మాల్సూర్ జీవితం స్ఫూర్తిదాయకం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు




**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 26 కోదాడ (మోతే)**
మోతే: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ఇండ్లమాల్సూర్ జీవితం స్ఫూర్తిదాయకం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. గురువారం మోతే మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఇండ్ల మాల్సూర్17వవర్ధంతి సందర్భంగా ఆయన స్మారకస్తూపానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో జరిగిన భూమి, భుక్తి, విముక్తి పోరాటంలో ఇండ్లమాల్సూర్ నిర్వహించిన పాత్ర మరువలేనిదని అన్నారు. తుపాకి పట్టి దొరలను, భూస్వాములను, జాగీర్దారులను, నిజాం ప్రభుత్వాన్ని గడగడ లాడించిన విప్లవ వీరుడు ఇండ్ల మాల్సూర్ అన్నారు. దళ కమాండర్ గా పనిచేసే మహారాష్ట్ర రాష్ట్రంలోని జాన్నా జైల్లో జైలు జీవితం గడిపారని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దుర్మార్గంగా తెలంగాణ రైతాంగ వాయిదా పోరాటానికి మతం రంగు పోస్తుందన్నారు. ఇది ఆనాటి అమరవీరుల త్యాగాలకు ద్రోహం చేసినట్టేనని బిజెపిపై మండిపడ్డారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం అందరి పైన ఉందన్నారు. దేశంలో బిజెపి మతసామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలని చూస్తుందని దాని కుట్రలను లౌకిక వాదులు, ప్రజాస్వామిక వాదులు రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని కోరారు. దేశానికి బిజెపి ప్రమాదకరమైతే అత్యంత ప్రమాదకరం దాని ఆర్ఎస్ఎస్ భావాజాలం అన్నారు. నమ్మిన హాస్యం కోసం కొట్లాడిన విప్లవ యోధుడు ఇండ్ల మాల్సూర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఇండ్ల మల్సూర్ స్థూపం ముందు సిపిఎం జెండాను సిపిఎం గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీనివాస్ ఆవిష్కరించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలోసిపిఎం మండలకమటి సభ్యులు కిన్నెర పోతయ్య, నాగం మల్లయ్య, జంపాల స్వరాజ్యం, గుంట గాని యేసు, బానోత్ లచ్చి రామ్, చర్లపల్లి మల్లయ్య, మేకల ఉపేందర్, బానోతూ వేంకన్న, సోమ గాని మల్లయ్య, ఎర్రబోయిన మల్సూర్, కక్కిరేణి సత్యనారాయణ, అండెం వెంకటమ్మ,ఎడమ పద్మ, అండం వెంకటమ్మ, నాగమ్మ, మేకల పుష్ప, కుటుంబ సభ్యులు ఇండ్ల కృష్ణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది





**రాయికల్-మీడియా టుడే-మార్చి 27:**
మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో 20 లక్షలతో రెండు, భూపతి పూర్ గ్రామంలో 20లక్షలతో రెండు, వడ్డేలింగాపూర్ గ్రామంలో 10లక్షలతో ఒకటి, వడ్డెర కాలనీలో 10లక్షలతో ఒకటి, చర్ల కొండాపూర్ కొండాపూర్ గ్రామంలో 10లక్షలతో ఒకటి మహిళా సంఘం భవనాలకు గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో 60కి పైగా మహిళా సంఘం భవనాలు మంజూరు అయ్యాయని... మహిళా సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళలకు1300కోట్ల బ్యాంక్ వడ్డీ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి, తహశీల్దార్ నాగార్జున, ఎంపిఓ సుష్మా, ఏఈ ప్రసాద్, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచులు ఆకుల అంజా గౌడ్, గుర్రం భావన, బండారి మానస సాయి రాజ్, బోదాసు చంద్రశేఖర్, దేవుని రవి, ఉప సర్పంచులు చాంద్ పాషా, సంజీవ చారి, బోదాసు రాజేష్, భూక్యా శంకర్, లక్ష్మీనారాయణ, నాయకులు మోర హనుమండ్లు, కోల శ్రీనివాస్, ఏనుగు మల్లారెడ్డి, రవీందర్ రావు, బెజ్జంకి మోహన్, గన్నె రాజిరెడ్డి, సురేందర్ నాయక్, అనుపురం శ్రీనివాస్, ముఖీద్,రతిరుపతి గౌడ్, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో పట్టణంతో పాటు మండలానికి చెందిన 76 మంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంలో భాగంగా మంజూరైన 76లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగరాజు, ఎంపీడీవో చిరంజీవి, తహశీల్దార్ నాగార్జున, మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, వైస్ చైర్మన్ సౌజన్య శ్రీదర్ రెడ్డి, ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ బండల రేటు పెరిగిందని టిఫిన్ రేట్లు పెంచిన హోటల్ యజమానులు



**కోదాడ, మార్చి 26 (మీడియా టుడే)-:**
గ్యాస్ సిలిండర్లపై ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా ధరలు వసూలు చేస్తున్నారని గుర్తించిన నేపథ్యంలో, టిఫిన్ సెంటర్ల, హోటల్ యజమానులు దీనిని ఆసరా చేసుకుని టిఫిన్ ధరలను పెంచడం జరిగింది. కృతిమ కొరతను సృష్టించిన గ్యాస్ ఏజెన్సీల వారు గ్యాస్ ను అక్రమంగా బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కిసాన్ మోర్చ మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెబోయిన వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డీటీ సతీష్ కు మెమొరాండం అందజేయడం జరిగింది. ప్రజలకు అవసరమైన గృహ వినియోగ గ్యాస్‌పై అధిక ధరలు వసూలు చేయడం వలన సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాలపై ఈ అదనపు భారం మరింత ప్రభావం చూపుతోంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై తగిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మెమొరాండం ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల అధ్యక్షులు వీరబాబు, అనంతగిరి మండల అధ్యక్షులు సతీష్, జిల్లా నాయకులు జల్లా జనార్ధన్, రాష్ట్ర నాయకులు చిట్టయ్య, కృష్ణ ప్రసాద్, దేవరశెట్టి సత్యనారాయణ, విశ్వేశ్వరరావు, భూమా శ్రీనివాస్, సాగర్ల సతీష్, కొండయ్య, సుధాకర్ రెడ్డి, శంకర్, పసి, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్‌కు జర్నలిస్టుల ఘన సన్మానం

**వరంగల్ జిల్లా బ్యూరో మార్చి 26,మీడియా టుడే.**
నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ పెండె శ్రీలక్ష్మీ రామానంద్‌ను శుక్రవారం ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ స్వగృహంలో పూలమాలలు, శాలువాలతో మర్యాదపూర్వకంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ పెండె శ్రీలక్ష్మీ రామానంద్ మాట్లాడుతూ, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎమ్మెల్యే అందిస్తున్న ప్రోత్సాహం, సహకారం తమకు మరింత బలాన్ని ఇస్తోందన్నారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో నిరంతరం పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతి వార్డులో తలెత్తుతున్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని వివరించారు.అలాగే ఆయా వార్డుల కౌన్సిలర్లతో సమన్వయం సాధిస్తూ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు కట్టుబడి



పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పారదర్శక పాలన, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు లక్ష్యాలతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రడం శ్రీనివాస్, కుండె సురేష్, పుల్లూరి శ్రీనివాస్, వడ్లకొండ రాజుకుమార్, వడ్లకొండ పవిత్రన్, మహదేవుని జగదీష్, నల్లా వంశీ, గట్ల అమరేందర్, జెట్టబోయిన సాంబమూర్తి, ఆకారపు మోహన్, మహ్మద్ ఇబ్రహీం, కల్లెపు వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**చిలుకూరు మార్చి 26 (మీడియా టుడే)-:**
ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు చిలుకూరు ఎస్సై హనుమాన్ నాయక్ మండల కేంద్రం లోని జెర్రి పోతుల గూడెం గ్రామం లో ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, షీ టీమ్స్ పైన పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఎస్సై హనుమాన్ నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, రోడ్డు నియమ నిబంధనలపై, గంజాయి మత్తు పదార్థాలపై, షీ టీమ్స్ పై పటిష్ఠంగా పనిచేస్తున్నమని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థులు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ దుర్గ,మహిళా కానిస్టేబుల్ గౌతమి, కానిస్టేబుల్ సలీమ్, నగేష్,హోం గార్డ్ గాంధీ,సతీష్ పోలీస్ కళా బృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, సత్యం,చారి,కృష్ణ,నాగార్జున, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


## ద్వారకుంట గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా కలశాలలతో మహిళలు ఊరేగింపు



**కోదాడ, మార్చి 26 (మీడియా టుడే)-:**
మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో నీ శ్రీ లక్ష్మీ గణపతి పార్వతీ చంద్రమౌళీశ్వర సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరాముని విగ్రహానికి, బొడ్రాయి ముత్యాలమ్మ తల్లి అంకమ్మ తల్లి లకు జలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి పాలకి సురేష్ మాట్లాడుతూ మహిళలు పెద్ద ఎత్తున జలబిందులతో బొడ్రాయి వద్ద నుండి ఊరేగింపుగా బయలుదేరి దేవాలయం లోనీ రాముని విగ్రహానికి జలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలతో కలిసి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ ముండ్రా రంగనాయకమ్మ, పిచ్చయ్య, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## భద్రాచలం దేవస్థాన పాలకవర్గం నియామకం

### నేలకొండపల్లి నుంచి సభ్యులుగా దోసపాటిచంద్రశేఖర్.దండ సత్యనారాయణ



**నేలకొండపల్లి మార్చి 26 మీడియా టుడే**
భద్రాచలం దేవస్థానం పాలకవర్గ కమిటీనిప్రభుత్వం నియమించింది. నేలకొండపల్లి మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. దోసపాటి చంద్రశేఖర్. దండ సత్యనారాయణకు కమిటీలో స్థానం దక్కింది మొత్తం 14 మందితో కమిటీ నియమించారు. సభ్యులుగా నియమితులైన వారు డి కోటేశ్వరరావు. పి వెంకటేశ్వర్ రెడ్డి. జి శ్రీనివాసరావు. చలవల లక్ష్మీనారాయణ. నాగేంద్ర కుమార్. ఎం నాగేశ్వర కుమార్. పి సురేందర్. బి శ్రీనివాసరెడ్డి. ఆర్ జనార్దన్ రావు. ఎం రాము. బానోత్ బాల్య నాయక్. మహేష్ కుమార్.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### ఖమ్మంజిల్లాబిజెపికిసాన్ మోర్చాఅధ్యక్షుడు చావ కిరణ్ కుమార్



**నేలకొండపల్లి మార్చి 26 వీడియో టుడే**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. నే లకొండపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని. ఎన్నో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. రైతులకు ఎప్పుడో ఇవ్వాల్సిన రైతు భరోసా గడతలవారీగా అందిస్తుందని. ధాన్యానికి ఇచ్చినట్లుగానే చెరుకు మొక్కజొన్నకు కూడా క్వింటాలకు 500 బోనస్ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్ట సత్యనారాయణ. మండల కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## రామచలం కొండపై సామూహిక కుంకుమార్చన

**టేక్మాల్: మార్చ్ 26 (మీడియా టుడే)**



టేక్మాల్ :- మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో శ్రీ రామచలం కొండపై వెలిసిన దివ్య క్షేత్రం రామాలయ ఆలయం నిర్వహిస్తున్న 42వ కళ్యాణ మహోత్సవ ఉత్సవాలలో సందర్భంగా రెండవ రోజు చైత్ర శుద్ధ అష్టమి గురువారం వేద పండితులచే ఉదయం గోపూజ శ్రీరామ మూల మంత్ర వాహనము హోమం యాగము మహిళా స్త్రీమూర్తులచే సామూహిక కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## ఇలా అయితే రాకపోకలు ఎలా



**రాయికల్-మీడియా టుడే -మార్చి 27:**
రాయికల్ పట్టణంలోని రెండో వార్డులో విఎస్ గార్డెన్ దగ్గర డ్రైనేజీ పైకప్పు ధ్వంసం అయి ఇనుప చువ్వలు పైకి వచ్చాయి. దీనికి తోడు డ్రైనేజీ లైనింగ్ దెబ్బతిని మురుగు నిలుస్తుంది. పైకప్పు పగలడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగక ముందే పాలకవర్గం స్పందించి పైకప్పు మరమ్మతులు చేపట్టాలని.... మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103